RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :197 శుక్రవారం 03 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

హైదరాబాద్: ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.





2లో..

## పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు

ఏడు మండలాల అప్పగింత బిజెపి పుణ్యమే

వికృతత్వాన్ని బయటపెట్టుకున్న కిషన్ రెడ్డి

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

కాళేశ్వరం పై రేవంత్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ పార్లమెంట్‌లో విషం కక్కుతారా? నాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి, నేడు రాజకీయ లబ్ది కోసం అబద్ధాలా?





2లో..

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత

# ఫ్యూచర్ సిటీలో

## పనులు పరిశీలించిన సిఎం రేవంత్

హైదరాబాద్: కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల



2లో..

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి . సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు.

## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ: పసిడి ప్రియులకు శుభవార్త. పశ్చిమాసియా యుద్ధం కారణంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉంటాయోనని భయాందోళన చెందుతున్న తరుణంలో మగువలకు తీపికబురు. నిన్నటి రోజున భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా తగ్గాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో భారీ ఊరట లభించింది. తులం గోల్డ్‌పై రూ. 1,530 తగ్గగా.. కిలో వెండిపై రూ. 5,000 తగ్గింది. తులం గోల్డ్‌పై రూ. 1,530 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ. 1,400 తగ్గడంతో రూ. 1,38,800 దగ్గర అమ్ముడవుతోంది.



## రైతుకు భద్రత కల్పించేలా

# భూభారతి



2లో..

నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

మంత్రి పొంగులేటి స్పష్టీకరణ?

ప్రతి రైతు సర్వేనెంబర్ కు భూధార్ నెంబర్

సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పన కేటాయించారు. చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు.

మన సాక్షి,ఆమనగల్లు :

గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణిని ప్రతి రైతుకు ఇచ్చిన హామీ మేరకు, ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చామని అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ఎన్నికైందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ విటాయిపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి సమీకృత భూ భారతి పోర్టల్ ను మంత్రి ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రతి మనిషికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు సర్వేనెంబర్ కు భూధార్ నెంబర్ కేటాయిస్తా మని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ శాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేశామన్నారు. 10572 గ్రామాలకు విఆర్ఎలను నియమించినట్లు సర్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో 2 దశల్లో సుమారు 6000 లైసెన్సుడు సర్వేయర్ లను నియమించి నట్లు తెలిపారు.భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే ఆ సర్వే నెంబర్ కు సంబంధించిన సరిహద్దులు ఉంటాయని ప్రతి రైతుకు భూభారతి భరోసా లాంటిది అన్నారు.కల్వకుర్తి నియోజక వర్గానికి గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని 80% మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యాయని నియోజక వర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మంత్రిని కోరారు.అదే విధంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్,జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి,విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు,ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యాట గీత, మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్,తహసీల్దార్ ఖాద్రి, మున్సిపాలిటీ కమిషనర్ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ నేతలు,వివిధ శాఖల అధికారులు లు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం

ఎటిఎంలా ప్రాజెక్ట్ను వాడుకున్న కెసిఆర్

ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్

అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్

రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు.



2లో..

## గ్యారంటీలపై సందేహాలుంటే తెలంగాణకు రండి



అవినీతి, కుటుంబ పాలనలో ఒకేలా కేసీఆర్.. విజయన్ ప్రభుత్వాలు

కేరళలో యూడీఎఫ్ మ్యానిఫెస్టో విడుదలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: యూడీఎఫ్ ప్రకటించిన గ్యారంటీలపై విమర్శలు చేస్తున్న వారు... అవి ఎలా అమలవుతాయో తెలుసుకోవాలంటే తెలంగాణకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రత్యక్షంగా చూసి.. తమ ట్రాక్ రికార్డు పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు. కేరళ శాసనసభ ఎన్నికలకు సంబంధించి యూడీఎఫ్ మ్యానిఫెస్టోను కొచ్చిలో గురువారం ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "కేరళలో పినరయి విజయన్ హయాం ముగిసింది. ఇక యూడీఎఫ్ స్వర్ణయుగం మొదలవుతుంది. కేరళలో గత పదేళ్లుగా విజయన్ ప్రభుత్వం కొనసాగుతోంది. అలాగే 2014 నుంచి సుమారు పదేళ్లపాటు కేసీఆర్ తెలంగాణను పాలించారు. కుటుంబ పాలన, అవినీతి, అసమర్థ పాలన విషయంలో పినరయి విజయన్, కేసీఆర్‌ల మధ్య అనేక పోలికలున్నాయి. 2023లో తెలంగాణలో మాదిరి మార్పే ఈ సారి కేరళలో వస్తుంది. విజయన్ మా పార్టీకి రాజకీయ ప్రత్యర్థి. మోదీలా మాట్లాడటం నాకు సాధ్యం కాదు. విమర్శించకుండా ఉండటం నా స్వభావం కాదు.

# కొండగట్టులో వైభవంగా హనుమాన్ జయంతి



జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో గురువారం చిన్న జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. వివిధ ప్రాంతాలకు చెందిన మాలధారులు దీక్ష విరమణ చేశారు. బుధవారం సాయంత్రం నుంచి గురువారం సాయంత్రం వరకు లక్షన్నర మందికి పైగా మాలధారులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. గిరి ప్రదక్షిణలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన దాదాపు 20 వేల మంది భక్తులు కొండ చుట్టూ ఆరు కిలోమీటర్ల దూరం నడిచిన అనంతరం స్వామిని దర్శించుకున్నారు.

# అమరావతిని సకాలంలో పూర్తి చేసి చూపాలి

తెలంగాణకు కేంద్రం మొండి చేయి చూపడం సరికాదు

రాజ్యసభలో ఎంపి రేణుకా చౌదరి వ్యాఖ్య



2లో..

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. ÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## అమరావతికి చట్టబద్ధత దక్కడం అభినందనీయం

అమరావతి,: పార్లమెంట్ ఉభయ సభల్లో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై తన ఎక్స్ ఖాతా వేదికగా గురువారం సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ విజయం అమరావతి రైతులకు అంకితం ఇస్తున్నట్లు టీడీపీ జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. రాజధాని కోసం వారు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివి అంటూ రైతులపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతి ప్రస్థానంలో ప్రతీ అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారన్నారు. 2015లో రాజధానికి శంకుస్థాపన.. 2025లో పునర్నిర్మాణం... ప్రధాని మోదీ చేతుల మీదుగానే జరిగిందని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేసుకున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు హోంశాఖ మంత్రి అమిత్ షా పూర్తిగా సహకరించారని వివరించారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న చీకటి రోజులకు ఇది ముగింపు అని సీఎం చంద్రబాబు వివరించారు. పీ ప్రగతికి ఈ నిర్ణయం కొత్త నాంది అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీకి గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని ఆయన చమత్కరించారు. దేశానికే అద్వితీయమైన భవిష్యత్ నగరంగా అమరావతి నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## అరాచకాలకు కేరాఫ్ కూటమి ప్రభుత్వం

పల్నాడు: కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. జగన్ నేతృత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఈ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని అంబటి రాంబాబు పేర్కొన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా గుంటూరు వైసీపీ నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా కూడా ఆయనతో కలిసి పాల్గొన్నారు. పిన్నెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంబటి రాంబాబు ప్రభుత్వం మరియు పోలీసులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీయ కక్షతోనే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిని కూటమి ప్రభుత్వం 98 రోజుల పాటు జైలులో ఉంచిందని ఆరోపించారు. గుండ్లపాడు ఘటనలో ఒక వర్గానికి చెందిన వారు మరొక వర్గాన్ని హత్య చేసినప్పటికీ, ఆ కేసులో పిన్నెల్లి సోదరులను అక్రమంగా ఇరికించారని పేర్కొన్నారు. రాజకీయంగా తమకు అడ్డుగా ఉన్నారని భావించి టీడీపీ నాయకులు పిన్నెల్లి సోదరులపై తప్పుడు మర్డర్ కేసులు పెట్టారని విమర్శించారు అంబటి. ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మరియు జూలకంటి బ్రహ్మారెడ్డి కుట్రపన్నారని ఆయన ఆరోపించారు. అయితే, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. తన ఇంటిపై 7 గంటల పాటు దాడి జరిగినప్పటికీ పోలీసులు స్పందించలేదని, తాను హత్యాయత్నం నుంచి తప్పించుకున్నానని పేర్కొన్నారు. కొంతమంది ఐపీఎస్ అధికారులు అధికార నాయకులకు బానిసల్లా పనిచేస్తున్నారని, పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే తలుపులు వేసుకుని నిరసన తెలిపే స్థితికి ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఘటనపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఇక, ఎక్కడైనా శవం కనిపిస్తే చాలు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు..

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నెళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు'. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి విజయోత్సవాన్ని జరుపుకోవాలి' అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఆంధప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది. లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలియజేసిన ఇతర పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు.

## అమరావతిలో రైతులో సిఎం చంద్రబాబు భేటీ



అమరావతి: అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై ఉద్ధండరాయునిపాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సతీసమేతంగా వెళ్లిన సీఎం చంద్రబాబుకు అక్కడి రైతులు, మహిళలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఉద్ధండరాయునిపాలెంలో శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం పరిశీలించారు. అమరావతిలో పవిత్ర నీరు, మట్టి ప్రదేశం వద్ద చంద్రబాబు మోకరిల్లారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులేనని, ఇక అపజయం లేదని అన్నారు. రైతుల ఐకమత్యమే అమరావతిని గెలిపించింది. ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని తయారు చేస్తాం. తెలుగు జాతి గౌరవం, గుండె అమరావతి. వైకాపాకి ఇంకా జ్ఞానోదయం కలగలేదు. వైకాపా పీడ రాష్ట్రానికి విరగడ కావాల్సి ఉందన్నారు.. మావిగన్ అంటూ జగన్ కొత్త పదం తీసుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటో డిక్షనరీలో చూశాను. నాకెక్కడా దాని అర్థం దొరకలేదు. అమరావతిని చంపాలనుకున్న వైకాపా.. బాగుపడే సమస్యే లేదు. వాకౌట్ చేసిన వైకాపాను.. ప్రజలు బ్లాకౌట్ చేయాలి. వైకాపా చేసినంత నీతిమాలిన రాజకీయం ఎప్పుడూ చూడలేదు. అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా మాట ఇస్తున్నా. అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం అంటూ ప్రకటించారు. అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం. జగన్ మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. రాజధానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. ఇది రాజధాని కాదు.. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నాం. అమరావతికి గెలుపే తెలుసు.. ఓటమి అంటే ఏమిటో తెలియదు. మీ ఐకమత్యంతో రాజధానిని గెలుచుకున్నాం. అమరావతి చరిత్రలో మీ ప్రతాపం, పట్టుదల చూపించారు. చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుందని చంద్రబాబు అన్నారు.

## పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని ఆరోపించారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహమని అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. కాళేశ్వరం పై రేవంత్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ పార్లమెంట్‌లో విషం కక్కుతారా? నాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి, నేడు రాజకీయ లబ్ది కోసం అబద్దాలా? తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ.. తెలంగాణ గొంతు కోస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉందని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని వెల్లడించారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? . మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి? అంటు నిలదీశారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం. వచ్చేందుకు మీకు దమ్ముందా? అంటూ సవాల్ విసిరారు. క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా? అవివేకం అంటారా ? చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. 2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని, దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే ' అని వెల్లడించడం మీ కళ్ళకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడిన దాన్ని సమర్థించకపోగా ఉల్టా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డాడని హరీష్‌రావు విమరించారు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని రిప్రెజెంట్ చేయకుండా సప్రెస్ చేస్తుండటం సిగ్గుచేటని పేర్కొన్నారు.

## గ్రామీణాభివృద్ధికి కేంద్రం పెద్దపీట

**పంచాయితీ నిధుల విడుదలే సాక్ష్యం**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీల కోసం రూ.619.85 కోట్లు విడుదల చేయడాన్ని స్వాగతించారు కేంద్ర మంత్రి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతూ ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. కేంద్రం విడుదల చేసిన రూ.619.85 కోట్ల నిధుల్లో రూ.371.91 కోట్లు టైడ్ గ్రాంట్, రూ.247.94 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ కింద ఉన్నాయన్నారు. టైడ్ గ్రాంట్ నిధులతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, వర్షపు నీరు సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు వంటి అనేక పనులు చేయవచ్చన్నారు. అన్ టైడ్ గ్రాంట్ నిధులను మాత్రం స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభల్లో నిర్ణయం తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం.. గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందిన వెంటనే ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు 10 పని దినాలలోపు సంబంధిత గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే బదిలీ చేయాల్సి ఉంటుంది. అంతకుమించి ఆలస్యం జరిగితే రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాల కోసం తీసుకున్న మార్కెట్ రుణాలు/రాష్ట్ర అభివృద్ధి రుణాల(÷ూఆఒ)పై చెల్లిస్తున్న వడ్డీ రేటు ప్రకారం గ్రామ పంచాయతీలకు వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే కేంద్రం విడుదల చేసిన నిధులకు సమానంగా మ్యాచింగ్ గ్రాంట్లు విడుదల చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. తాజాగా 2025-26కు సంబంధించి రూ.619.85 కోట్లను మొదటి విడత కింద విడుదల చేసింది. ఇక, 16 ఆర్థిక సంఘం కింద 2026-27 నుంచి 2030-31 మధ్య కాలంలో తెలంగాణలోని గ్రామ పంచాయతీలు రూ.9,968 కోట్లను గ్రాంట్ రూపంలో కేంద్రం నుంచి పొందనున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం సకాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించని కారణంగా.. రెండేళ్ల పాటు (2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన) నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగిన తర్వాత కేంద్రం వాటిని విడుదల చేసింది. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులనూ కేంద్రం విడుదల చేసింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించాయి. అయినప్పటికీ.. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించగానే నిధులను విడుదల చేసింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను రేండెళ్లపాటు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలనతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొచ్చింది. ఇకపైనా ఎప్పటికప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పిస్తే తదనుగుణంగా నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంటూ ప్రకటన జారీ చేశారు.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

న్యూఢిల్లీ: రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు.

## నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

రంగారెడ్డి:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం రెండో విడతకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మితాయిపల్లి పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పథకంపై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించారు. చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ పక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు..తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులుగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించిన

ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

## భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

**అక్రమాలకు ఇక చెక్ : పొంగులేటి**

రంగారెడ్డి: రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

## అమరావతిని సకాలంలో పూర్తి చేసి చూపాలి



న్యూఢిల్లీ :ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై రాజ్యసభలో వాడివేడిగా చర్చ జరిగింది. గురువారం నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పెట్టరా పేరు అమరావతి.. పిలవరా కమరావతి అని... గతంలోనే మాజీ సీఎం జగన్ కు చెప్పానని అన్నారు. 12ఏళ్ళ తర్వాత ఈ బిల్లు సభకు రావడం బాధాకరమని..పాలసీ పెరలాసిస్ కారణంగా ఏపీ 12 ఏళ్ళు నష్టపోయిందని అన్నారు.ఇది అమరావతి రైతుల విజయమని..ఎంత వేధించినా రైతుల నిరసన ఆగలేదని అన్నారు. అమరావతికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని రేణుక చౌదరి అన్నారు. విభజన హామీలు 12 ఏళ్ళ పాటు విస్మరించారని.. దుగ్గరాజపట్నం, కడప స్టీల్ ప్లాంట్ ను ముగిసిన అధ్యాయం చేశారని అన్నారు.బిల్లు పెట్టడం కాదు.. సమయానికి అమలు చేసి చూపించాలని అన్నారు. ఏపీ తెలంగాణ మధ్య రూ. లక్షా 47 వెల కోట్ల ఆస్తుల పంపకాలు జరగలేదని అన్నారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలు ఆడుకుంటోందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నిలబెట్టుకోలేదని..రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వలేదని అన్నారు . రాజకీయ అవసరాల కోసమే ఏపీకి విభజన హామీలు అమలు చేస్తున్నారని.. తెలంగాణకు మాత్రం మొండి చెయ్యి చూపిస్తున్నారని అన్నారు.

## చికెన్ షాపులకు 40 మార్జిన్ ఇస్తున్నాం

**కొందురు కావాలనే తప్పదోవ పట్టిస్తున్నారు**

**బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డనేషన్ కమిటీ వెల్లడి**

హైదరాబాద్:చికెన్ రేటు మార్జిన్ విషయంలో చికెన్ రిటైల్ షాపు వ్యాపారులు పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డనేషన్ కమిటీ తెలిపింది. రిటైల్ షాపుల ఆరోపణలపై హైదరాబాద్ సోమాజిగూడాలో గురువారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు రామిరెడ్డి , బాలసుబ్రహ్మణ్యన్ , రాజిరెడ్డి లు మాట్లాడారు. చికెన్ లైవ్ రేట్ తో పాటు రిటైల్ ధరలను పేపర్ ద్వారా ప్రకటనలు ఇస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్లుగా కిలోకు 40 రూపాయలు మార్జిన్ ఇస్తున్నామని , కరోనా సమయంలో కూడా అంతే ఇచ్చామని తెలిపారు. బంద్ లో ఉన్న వ్యాపారులు కిలోకు 30 రూపాయలు అడుగుతున్నారని... తాము 40 ఇస్తున్నామన్నారు. కొందరు కావాలనే వ్యాపారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కంపెనీలు నష్టాల్లో ఉన్నా కస్టమర్ పై భారం పడకుండా రేటును నిర్ణయిస్తున్నామని తెలిపారు. రిటైల్ వ్యాపారులతో తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, వారికి వస్తున్న మార్జిన్ పై వివరించి చెబుతామని అన్నారు. మరోవైపు చికెన్ పై మార్జిన్ పెంచి, న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైల్ చికెన్ షాప్స్ అసోసియేషన్ చేస్తున్న బంద్ రెండో రోజుకు చేరుకుంది. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రకటిస్తున్న రిటైల్ అసోసియేష్ సభ్యులు.. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ పెంచేవరకూ నిరవధిక బంద్పాటిస్తామని హెచ్చరించింది. చికెన్ పై మార్జిన్ ఇవ్వకపోవడం పౌల్ట్రీ కంపెనీల తీరుకు నిరసనగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, గోపి, యాదగిరి, వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల 26 శాతం ఉన్న మార్జిన్ ను పౌల్ట్రీ కంపెనీలు16 శాతానికి తగ్గించాయని, దీనివల్ల చికెన్ షాపుల నిర్వాహకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

# కేతేపల్లిలో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి

**కేతేపల్లి ఏప్రిల్ 04 మనసాక్షి.**



కేతేపల్లి మండల కేంద్రంలో గౌడ భవన్లో గౌడ సంఘం అధ్యక్షుడు అయితగోని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఫ్లెక్సీకి దండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గౌడ సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్వోకు వినతి

**గుర్రంపోడు, ఏప్రిల్ 2,మన సాక్షి :**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని చేపూర్ గ్రామపంచాయతీలో గురువారం నిర్వహించిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు తమ డిమాండ్లను వినిపించారు. వికలాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ, ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు కోమ్ము హరికుమార్ ఆధ్వర్యంలో పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వృద్ధులకు అందుతున్న పెన్షన్‌ను ?2,000 నుండి ?4,000లకు, వికలాంగులకు అందుతున్న ?4,000 పెన్షన్‌ను ?6,000లకు పెంచాలని డిమాండ్ చేశారు.

# కళాకారుని అంతిమయాత్రలో ఎమ్మెల్యే

**తుర్కపల్లి,ఏప్రిల్ 2 మన సాక్షి-**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గాయకుడు కళాకారుడు జహంగీర్ గురువారం ఆకస్మికంగా మరణించడంతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళతో ప్రజల గుండెల్లో చైతన్యం నింపిన గొప్ప యోధుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నుండి, తన వంతు జహంగీర్ కుటుంబానికి సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఉద్యమ సమయంలో ప్రస్తుత సమయంలో గజ్జల శబ్దంతో గలమెత్తిన విప్లవ స్వరానికి జోహార్లు తెలిపారు. బలుగు బలహీన వర్గాల కన్నీళ్లను గీతలుగా మలిచిన మహానుభావునికి నివాళులర్పిస్తున్నట్టు తెలిపారు. తన గాత్రంతో ప్రజల సమస్యలను ప్రపంచానికి వినిపించిన మహోన్నత వ్యక్తిత్వానికి జోహార్లని కళాకారుడిగా మాత్రమే కాదు సమాజ మార్గదర్శిగా నిలిచిన మహానుభావుడని ఆయన స్వరం ఆగిపోయిన ఆయన ఆలోచనలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన వెంట మండల నాయకులు పాల్గొన్నారు..

# చామలేడులో గ్రామ సభ

**గుర్రంపోడు, ఏప్రిల్ 2,మన సాక్షి :**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని చామలేడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ గుండెబోయిన శారద కిరణ్ కుమార్ అధ్యక్షతన గురువారం రోజున "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" గ్రామ సభ అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుర్రంపోడు రక్షక భట నిలయ అధికారి ఎస్సై వెంకన్న హాజరయ్యారు. గ్రామ ఉపసర్పంచ్ గుండెబోయిన చిన్న పెద్దయ్య ,గ్రామ అభివృద్ధి ప్రణాళికపై జరిగిన ఈ చర్చలో వార్డు సభ్యులు మొపూరి శివ, పగిడిమర్రి మహేష్, దోటి లింగమ్మ, పగిళ్ల కళ్యాణి రమేష్, ఆవుల రాంబాబు, దోటి లింగమ్మ శంకర్ పాల్గొని, తమ వార్డుల సమస్యలను మరియు అభివృద్ధి పనులను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సభలో వివిధ విభాగాల అధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ రక్షక భటులు సత్యం, సైదులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి జానకి, పంచాయతీ అధికారి వెంకటేష్, విద్యుత్ శాఖ సిబ్బంది రవి, అంగన్వాడీ టీచర్ కళమ్మ, ఆశ కార్యకర్త రజిత,, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ పాల్గొని వారి విభాగాల పరంగా వివరాలను వెల్లడించారు. చామలేడు గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ జరిగిన ఈ సభకు గ్రామ యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రగతి ప్రణాళిక రూపకల్పనలో భాగస్వాములైన గ్రామసభను విజయవంతం చేశారు.

# ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు

**దళారుల పాలవుతున్న ధాన్యం రాశులు**

**అర్వపల్లి ఏప్రిల్ 2 మన సాక్షి**



యాసంగి సీజన్ ప్రారంభమై రైతులు పండించిన ధాన్యాన్ని కోతలు, కోస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియక రైతులు తమ పంటలను దళారులకు విక్రయిస్తున్నారు.

యాసంగి సీజన్లో, ఏప్రిల్ నెలలో వడగండ్ల పడే అవకాశం ఉండడంతో రైతులు ముందు జాగ్రత్త చర్యగా నాట్లు వేసుకోవడంతో మార్చి చివరి వారంలోనే వరి పంటలు, చేతికొస్తుంది అని తెలిపారు.

మహిళా సంఘాలు, వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా, కొనుగోలు చేస్తే రైతులకు క్వింటా 2400 రూపాయలు ధరవస్తుంది. దళారులకు, మిల్లర్లకు, మధ్యవర్తులకు, రైతులు ధాన్యం అమ్మితే, 1700 లేకపోతే 1800 ధర వస్తుంది, ఒక క్వింటాకు 600 నుండి 700 రూపాయల నష్టంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో అమ్ముకుంటున్నారు. లక్షలాది రూపాలు పెట్టుబడి పెట్టి ఇప్పుడు ధాన్యం తక్కువ ధరకు అమ్మడంతో పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనాలని రైతులు కోరుకుంటున్నారు.

# గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**అర్వపల్లి ఏప్రిల్ 2మన సాక్షి**



మండల కేంద్రమైన అర్వపల్లి లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు జిల్లా అధికారులకు వినతి పత్రాలను అందచేశారు.

మండల కేంద్రమైన అర్వపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలని, కేజీబీవీ పాఠశాల వర్షపునీటిలో మునిగిపోకుండా, పాఠశాల నుండి కొత్త కుంట వరకు డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని అన్నారు, కోతులు, కుక్కల నిర్మూల, దోమల బెడద, మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు, చెత్త డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని అన్నారు, 365 రెండు రోడ్ల పరిధిలో లైట్లు వెలుగుని పరిస్థితిని తెలిపారు. గ్రంథాలయ నిర్మాణం, వాటర్ ఫిల్టర్, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని , మండల కేంద్రంలో ఏటీఎం ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు, కో మారి మహేష్ ముదిరాజ్, వేముల మధు,ఈద కోటి, నాగరాజు, కంటి ఆసుపత్రి వేణు, నీలం రామకృష్ణ, కనుక మహేష్, కో మారి, ప్రవీణ్, రమేష్, సాయిని వీరస్వామి, పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అవగాహన

**పెన్ పహాడ్ ఏప్రిల్ 2 మన సాక్షి:**



మండలంలో వివిధ గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు జరిగినాయి కార్యక్రమంలో భాగంగా అనాజిపురంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సదస్సు లో సర్పంచ్ అనుములపూరి నాగయ్య, ఉప సర్పంచ్ చెన్ను స్వప్న, సూర్యాపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిడిమేలపు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గతము లో గ్రామముల జరిగిన అభివృద్ధి అంశాలపై ప్రజలకు ఇచ్చిన ప్రధాన సంక్షేమ పథకాలు రైతు భరోసా పథకం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీపై 500 రూపాయలు, సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్, చేయూత పెన్షన్లు, అలాగే గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, కళ్యాణ లక్ష్మి, చాద్ ముబారక్, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పథకం మంజూరు
చేసి ప్రభుత్వం పేదలకు అందిస్తుందని వారన్నారు. గ్రామంలో జరగవలసిన అభివృద్ధి పనులపై, జరగవలసిన అభివృద్ధిపై, ప్రభుత్వ పథకాలపై, లబ్ధిదారుల అభిప్రాయాలు స్వీకరించినారు, ప్రజలు నుండి వచ్చిన సూచనలను అభిప్రాయాలను స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, గ్రామ పాలకమండలి పానుగుల లింగమ్మ, ఎలక చర్ల సునీత, అనుముల పూరి జానకి రాములు, షేక్ ముస్తఫా, అనుముల పూరి రాజేష్ కుమార్, కొండ రమేష్, లక్కపాక విలేఖరి, మట్టపల్లి ఉపేందర్, నూకల స్వప్న ,నాయకులు దాసరి మట్టయ్య, నాంపల్లి సైదులు, చిన్ను విజయ్ రెడ్డి, భరత్ రెడ్డి, కృష్ణారెడ్డి, మెరుగు లచ్చయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, అంగన్వాడి టీచర్లు మాధవి, యాదమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ అనూష, ఏ పి సి చైర్మన్ అన్నమ్మమేరి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు ,గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బాయిలో పడిపోయిన వరి కోత మిషన్ ,

**పెన్ పహాడ్ ఏప్రిల్ 2 మన సాక్షి:**



పెన్ పహాడ్ మండలంలోని చీదెళ్ళ గ్రామం నకు చెందిన రైతు దేవరం ప్రభాకర్ రెడ్డి( హార్వెస్టర్ మిషన్ యజమానిది ) తంగేళ్ల గూడెం గ్రామ రహదారి మధ్యలో నిన్న పొలం కొయ్యటానికి వెళ్లిన హార్వెస్టర్ మిషన్ డ్రైవర్ నడుపుతుండగా, ప్రమాదవశాత్తు అదుపుతప్పి, హార్వెస్టర్ ప్రమాద వశాత్తు హార్వెస్టర్ మిషన్ పొలం ప్రక్కన ఉన్న నీరు లేని బాయిలో పడిపోయింది . తృటిలో ప్రమాదవశాత్తు నుండి డ్రైవర్ వరికల్లు సైదులు చాక చక్యంగా వరి కోత మిషన్ మీద నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు . ఎలాంటి ప్రాణ నష్టంజరగలేదు. భారీ క్రేన్ సాయంతో హార్వెస్టర్ మిషన్ ని బావిలో నుంచి బయటికి తీయడం జరిగింది కోత మిషన్ బావిలో పడి కోత మిషన్ పార్ట్స్ దెబ్బ తినడం జరిగింది . భారీ నష్టం వాటిల్లింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగనందుకు ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. పెనపహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది .

# 'మీ సేవ'కు అంతరాయం

**' 3 నుంచి 5 వరకు సేవల నిలుపుదల**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**




సర్వర్ నిర్వహణ పనుల నేపథ్యంలో 'మీ సేవ' ఆన్లైన్ సేవలకు తాత్కాలి క అంతరాయం ఏర్పడనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు . ఏప్రిల్ 3 సాయంత్రం 5గంటల నుంచి 5వ తారీకు ఉద యం 8 గంటల వరకు నిర్వహణ పనులు, సర్వర్ పనితీరు మెరుగు దల, భద్రతా వ్యవస్థల అప్ గ్రేడ్, సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నారని . ఈ సమయంలో సంబంధిత విభాగాలకు చెందిన ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ సేవలు తాత్కాలికంగా పనిచేయవని, ప్రజలు అత్యవసర సేవలను ముందుగానే వినియోగించుకోవాలని సూచిం చారు. నిర్వహణ పూర్త యిన అనంతరం సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు. సాంకేతిక వ్యవస్థలను ఆధునీకరించ డంలో భాగంగానే ఈ చర్యలు చేపడుతున్నామని, భవిష్యత్తులో వేగవంత మైన, అంతరాయం లేని సేవలను అందించేందుకు ఈ నిర్వహణ ఉపయో గపడుతుందని కలెక్టర్ తెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.**



**కేతేపల్లి ఏప్రిల్ 02 మనసాక్షి.**

ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో, మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో ను నిర్వహించిన గ్రామసభ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 15 కోట్ల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నామని ఆయన తెలిపారు. కేతేపల్లి మండల కేంద్రంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేతేపల్లి సర్పంచ్ బీరం జాన్ రెడ్డి, చెరుకుపల్లి సర్పంచ్ అల్లి సంధ్యారాణి ల అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలలో జడ్పీ సీఈవో ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులామాధవ రెడ్డి , తాసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో నాగలక్ష్మి, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, గ్రామ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీజన్ ఉద్యోగుల వంటావార్పు

**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**



ఒకే సంస్థలో ఒకే రూల్ అమలు చేసి ఆర్టిజన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ గణేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎన్ని మార్లు విన్నవించినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. ఆర్టిజన్ ఉద్యోగుల మస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టిజన్ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ఇ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున వంటావార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పని చేస్తున్న అందరికి ఎపీఎస్ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు. బిల్ కలెక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆన్మాన్డ్ కార్మికులకు ఆర్టీజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ వంటావార్పు కార్యక్రమానికి అన్ని ట్రేడ్ యూనియన్లు, టివిఎఇ జేఏసి నాయకులు సంఘీబావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసి కన్వీనర్ తిరుపయ్య, నర్సింహ్మాచార్యులు, కొండ నకులుడు, వీరభద్రం, పబ్బు మల్లయ్య, నాగమణి, దీప్తి, శ్రీదర్రెడ్డి, నాగరాజు, వెంకన్నలు పాల్గొన్నారు.

# శిష్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**మన సాక్షి, ఏప్రిల్ 02, మిర్యాలగూడ :**




నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని చైతన్య నగర్ లో ఉన్న శిష్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే, వార్షిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిష్య పాఠశాల ప్రిన్సిపల్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న సాంస్కృతిక, విద్యా, వైజ్ఞానిక కార్యక్రమాలు విద్యార్థులను ప్రతిభను మెరుగుపరుచుతాయన్నారు. అందుకుగాను పాఠశాలలో బతుకమ్మ, సంక్రాంతి, సైన్స్ డే, మ్యాథ్స్ డే కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు గుడ్ బిహేవియర్, స్పోకెన్ ఇంగ్లీష్, బెస్ట్ ర్యాంకర్స్ కు మెమెంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్, డిజిటల్ నేరాలపై అవగాహన

**అర్వపల్లి ఏప్రిల్ 2 మన సాక్షి**



సైబర్ నేరాలపై పోలీస్ శాఖ చేస్తున్న అవగాహన సదస్సుల ద్వారా ప్రజలలో చైతన్యం వస్తుందని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు.

గురువారం మండల కేంద్రంలో జరిగిన ప్రజాప్రాలన ప్రగతి నివేదిక గ్రామసభ కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్ ,గంజాయి, మత్తు పదార్థాల రవాణా వినియోగం పై విద్యార్థులకు, పూర్తిస్థాయిలో వివరించినట్లు తెలిపారు. మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలలో ఈరోజు గ్రామసభ నిర్వహించారు. అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో, ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ఉచిత కరెంటు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు, ఇందిరమ్మ ఇండ్లు, సంఘ బంధం మహిళా సమాఖ్య లకు వడ్డీలేని రుణాలు, ఇస్తూ మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో, అర్వపల్లి ఎస్సై ఈట సైదులు, రెవిన్యూ అధికారులు, ఏఎంసి డైరెక్టర్ సైదులు, వేల్పుల రమేష్ ముదిరాజ్, మహారాజు, వీర పాపయ్య,అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు వీరస్వామి, కార్తీక్, సంపత్, మల్లేష్, మానస, రేణుక, కలమ్మ, స్నేహ, యశోద, ప్రవీణ్, ఏఎన్ఎం జ్యోతి, హాస్టల్ వార్డెన్ రామానుజాచార్యులు, దీపిక నాగమణి, పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .

# ఏకాంత సేవలతో ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

**శాలిగౌరారం ఏప్రిల్ 2 మనసాక్షి**



శాలిగౌరారం లోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో పది రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు ఏకాంత సేవలతో ముగిసాయి. ఆదివారం రాత్రి ఆలయంలో సీతారామచంద్రస్వామి దేవతా విగ్రహ మూర్తులను గరుడ వాహనశీపై భక్తులు సేవలు తీయించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్తలు శేషం రామచంద్రాచార్య, రఘునందనా చార్యులు,ఫణింద్రాచార్యులు, రత్నమా చార్యులు, నర్సింహ చార్యులు, జగన్ మోహన చార్యులు భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమం లో తిరుమలరాయిని గూడెం సర్పంచ్ చాడ కవిత–సురేష్ రెడ్డి, శాలిలింగోటం సర్పంచ్ వంగూరి కవిత–వెంకన్న,లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ బుడిగె శ్రీనివాసులు,ఏఎస్ఐ కర్రె వెంకన్న వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై తీర్మాణం

**శివంపేట ఏప్రిల్ 2 మన సాక్షి**



శివంపేట మండలంలోని కొంతంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 వ రోజు భాగంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ గ్రామ సభలో గ్రామంలో నెలకొన్న వివిధ సిసి రోడ్లు మురికి కాలువల అభివృద్ధి అంశాల పైన గ్రామ సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు సర్పంచ్ చింతల విజయ వెంకటరామిరెడ్డి అన్నారు ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి చెందుతాయి నిధులు వస్తాయని సందర్భంగా గ్రామ సభలో చెప్పారు ఈ కార్యక్రమంలో మండల మాజీ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. గ్రామపంచాయతీ సభ్యులు గ్రామస్తులు పెద్దలు తదితరులు మహిళలు పాల్గొన్నారు

## హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**



హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద గల అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని శోభాయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో ప్రజలు ప్రతి పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. శ్రీరాముని, హనుమంతుని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో హనుమాన్ విజయోత్సవ దినోత్సవం వెలుగులు నింపాలని, శ్రీరాముని, హనుమంతున్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్, అభయాంజనేయ స్వామి ఆలయం కమిటీ చైర్మన్ కొత్త ఆంజనేయులు, ఆలయ అర్చకులు దరూరి రామానుజాచార్యులు, దరూరి శ్రీదరాచార్యులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు కారింగుల ఉపేందర్,పర్వతం శ్రీధర్, బైరు విజయ కృష్ణ, సంకరమద్ది మధుసూదన్, పున్నం సందీప్, బిజెపి నాయకులు రంగరాజు రుక్మారావు, చల్లమల్ల నరసింహ, పాండురంగా చారి, ఎల్గూరి రామ్మూర్తి, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, యామా సంతోష్, శ్రీరంగం రాము, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**బిసి టియు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామమూర్తి గౌడ్**

**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**



బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. పాపన్న ను స్ఫూర్తిగా తీసుకోని బడుగు బలహీన వర్గాలు బహుజన రాజ్య స్థాపనే ధ్యేయంగా పాటు పడాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాటి దొరల అరాచకాలు మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని సామాన్య ప్రజల హక్కులను కాపాడిన గొప్ప యోధుడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పరితపించిన పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. కార్యక్రమంలో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ గౌడ్, గొపగాని సుధాకర్ గౌడ్ గుణగంటి సురేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి వేణు సిద్ధార్థ గౌడ్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రవి గౌడ్, కార్యదర్శి సురభి శ్రీధర్ గౌడ్, తుంగతుర్తి డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్, తండ అంజయ్య గౌడ్, బైరు విజయ్ గౌడ్, చిత్తలూరి రవీందర్ గౌడ్, ఉయ్యాల నర్సయ్య గౌడ్, పులుసు శ్రీనివాస్ గౌడ్,
అంతటి వెంకన్న గౌడ్, బాలగాని కుమార్ గౌడ్, మట్టపల్లి సైదులు గౌడ్, రెడ్డి మల్లికార్జున గౌడ్, గునుగుంట్ల నాగరాజు గౌడ్, రాచకొండ సురేష్ గౌడ్, రాచకొండ ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు

**తుర్కపల్లి, ఏప్రిల్ 2 మన సాక్షి-**



తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో గురువారం ఎలగల రాజయ్య, పోరెడ్డి పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ ఆంజనేయ స్వామికి అభిషేకాలు, చందనాభిషేకం అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, సర్పంచ్ సోమల్ల వెంకటేశం,ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,తుల్లా రంగనాథ్, రవికాంత్, రమాకాంత్, ఈశ్వర్, పోరెడ్డి శ్రీనివాస్, ఏలగల ఆంజనేయులు, పడాల శ్రీకాంత్, డాక్టర్ ఆకుల దేవయ్య, బొ రెడ్డి హనుమంత రెడ్డి, పత్తిపాటి హనుమంతరావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ဂ

## సి ఎం చిత్రపటానికి న్యాయవాదుల పాలాభిషేకం

**తుంగతుర్తి మన సాక్షి ఏప్రిల్ 2.**



తుంగతుర్తి మండలంలోని జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేస్తూ జూనియర్ సివిల్ కోర్టు బార్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందరి మాట్లాడుతూ బేస్తవారం మండల బార్ అసోసియేషన్ సభ్యులంతా న్యాయవాదుల రక్షణ కోసం చట్టాన్ని తీసుకొచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో న్యాయవాదులు జిల్లా కుమారస్వామి హరిచరణ్ రవికుమార్ వజీర్ భానోత్ ప్రతాప్ రాజు నాగరాజు సైదులు పలువురు లాయర్లు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న నేటి యువతరానికి ఆదర్శం

**సూర్యాపేట ఏప్రిల్ 2 మనసాక్షి**



బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో దళిత బహుజనులు రాజా అధికారం కోసం ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాపన్న గౌడ్ 317 వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలా లేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాడు పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం హర్ష నియమన్నారు. 12 మందితో ఏర్పాటైన పాపన్న గౌడ్ సైన్యం 12,000 మంది సైన్యాన్ని తయారుచేసి బహుజన రాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, ప్రతీక అన్నారు.పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్క బహుజన బిడ్డ తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని కోరారు. తెలంగాణ ప్రాంతాలలోనీ అన్ని 33 జిల్లా కేంద్రాలలో పాపన్న గౌడ్ విగ్రహాలను నెలకొల్పడంతోపాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుట్టిన జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి పేర్కొన్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ మీద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఒక ఎకరం స్థలంలో ఉద్యానవనం కూడా నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్. తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్. రాష్ట్ర కోశాధికారి పాల సైదులు రాష్ట్ర సహాయ

కార్యదర్శి బుడిగ నవీన్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలదరుడు దేవత్ కిషనాయక్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు మాది రెడ్డి గోపాల్ రెడ్డి బానోతు జానీ నాయకు కొత్తపల్లి వెంకన్న పట్టేటి కిరణ్ శ్రీనివాస్ రెడ్డి రాపర్తి జానయ్య శ్యామ్ సారగండ్ల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**గరిడేపల్లి ఏప్రిల్ 2 మనసా క్షి**



గరిడేపల్లి,మండలశీకీతవారిగూడెం మెయిన్ సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 316 (వర్ధంతి) ఆత్మ బలిదాన్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మండల కమిటీ మరియు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్,మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ దొరలకి పెత్తందారులకి మొగలు సామ్రాజ్యం వాదులకి దీటుగా నిలబడి పోరాటం చేసిన యోధుడు సర్వాయి పాపన్న,

గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పోలంపల్లి ఆనంద్ బాబు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఒక వ్యక్తి కాదు పెద్ద శక్తి అని అలాగే అలాంటి వ్యక్తి మన గౌడ కుటుంబంలో పుట్టడం మన అదృష్టంగా భావిస్తూ ఆ రోజులలోనే 12 మందితో సైన్యం ఏర్పరచుకొని వేల మందితో సైన్యాన్ని తయారు చేసిన ధైర్యశాలి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి రామనాదం గౌడ్ ,మాజీ సర్పంచ్ సంకబుడ్డి నర్సయ్య యాదవ్,మండల్ నాయకులు బొల్లెపల్లి శ్రీనివాస్ గౌడ్ గౌడ గీత కార్మిక సంఘం సొసైటీ చైర్మన్ పురుషోత్తం గౌడ్ శ్రీ కంట మహేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుడుపురి గోపయ్య గౌడ్,జిల్లా నాయకులు నర్సింగ్ అంజయ్య గౌడ్,నాగ సైదులు గౌడ్ బక్కయ్య గౌడ్ గురవయ్య గౌడ్ తుమ్మల వెంకటేశ్వర్ల గౌడ్, ధనమూర్తి

గౌడ్,కట్టుకోల సైదయ్య గౌడ్,గుండు సైదులు గౌడ్ నర్సింగ్ వెంకన్న గౌడ్ బొల్లెపల్లి లక్మినర్సు గౌడ్, మరియు గౌడ సంఘం
యూత్ నాయకులు గుండు వీరబాబు గౌడ్, గుండు రమేష్ గౌడ్ ,గుండు సతీష్ గౌడ్ తండా వినోద్ గౌడ్ , మండవ నాగేశ్వరావు గౌడ్, గుండు సురేష్ గౌడ్ అమర గాని సతీష్ గౌడ్ ,యశ్వంత్ గౌడ్, గుండు సైదులు గౌడ్ అశోక్ గౌడ్ వీరాంజిగౌడ్, మల్లారపు లింగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## నత్త నడకన రోడ్డు విస్తరణ పనులు

**నడిగూడెం , ఏప్రిల్ 2, మన సాక్షి :**

నడిగూడెం నుంచి శాంతినగర్ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనులు వాహనదారులకు నరకప్రాయంగా మారాయి. సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చే క్రమంలో కంకర పోసి వదిలేయడంతో, ప్రయాణం ప్రమాదకరంగా తయారైంది. గురువారం ఆదర్శ పాఠశాల విద్యార్థులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు కంకరలో దిగబడిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ద్విచక్ర వాహనాలు కనీసం ముందుకు కదలలేని పరిస్థితి.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు.

## త్రిపుర గవర్నర్‌కు ఘన స్వాగతం



**నల్లగొండ, ఏప్రిల్ 2, మన సాక్షి**

నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్ .ఇంద్రసేనారెడ్డి కిరోడ్లు భవనాల అతిథి గృహం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి రోడ్లు, భవనాల అతిథి గృహం వద్ద రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**నడిగూడెం ఏప్రిల్ 02,మన సాక్షి :**



గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన గ్రామసభ లో మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని దృఢ సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ సూరయ్య, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు లింగయ్య, మనిషా, విజయ, సరస్వతి, శైలజ, మహేందర్ ప్రసాద్, మాధవి, నాజియా, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్,విద్యుత్ ఏఇ,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిదులు, గ్రామ పెద్దలు,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వ్యవసాయ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్,వివోలు వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి




**చింతపల్లి. ఏప్రిల్ 2 మన సాక్షి....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టే ప్రతి ఒక సంక్షేమ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ దొంతగోని యాదమ్మ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. 10 సంవత్సరాల కాలంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు చేసింది శూన్యమన్నా రు. ప్రజా సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తులపై నిందలు మోపడం సిగ్గుచేటు అన్నారు. మీకేం మాత్రం సమాజం పై మానవత్వం ఉంటే ప్రజలకు సేవలు అందించాలని ఆమె కోరారు. ప్రతి వ్యక్తికి పదవి ముఖ్యం కాదు ప్రజా సమస్య లే ముఖ్యమని ఆమె సూచించారు.. పదవులు ఈరోజు ఉంటాయి రేపు పోతాయి రేపు పోతాయి కానీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వ్యక్తులను ఎప్పుడు గుర్తుంచుకుంటారని ఆమె అన్నారు. ప్రతి వ్యక్తికి పదవులు ముఖ్యం కాదు సామాజిక సేవ లక్ష్యం గా మనమందరం పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హిందూజా, స్థానిక సర్పంచ్ దొంతగొని యాదమ్మ, ఉప సర్పంచ్ పోలే రాజు, వార్డు సభ్యులు డి లతీఫ్, రాజ మల్లేష్ అనూష, వసంత, పి సత్తయ్య, ఏ శ్రీను, జి కృష్ణ, పి యశోద, సిద్ధ గొని లత శ్రీనివాస్ గ్రామ పెద్దలు వివిధ శాఖల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రగతి రథ సారథి మంత్రి సీతక్క

**మంగపేట, ఏప్రిల్ 2 మన సాక్షి**



ప్రజా పాలనలో ప్రగతి రథసారథి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. మంత్రి సీతక్క సారథ్యంలో ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో అభివృద్ధి వెలుగులు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలలో ఇప్పటివరకు తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి అందించిన పథకాల వివరాలను తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రణాళికాబద్ధంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు తమ గ్రామాభివృద్ధికి ఇతోదికంగా కృషిచేసిన మంత్రి సీతక్కకు ప్రజల తరపున సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎట్టి రాంబాబు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, కటుకూరి శేషయ్య, లక్కీ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ మోయినుద్దీన్, పెస మొబలైజర్ డబ్బులు ముత్యాలరావు, మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా మెంబర్ రాజమల్ల సుకుమార్, స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన హనుమాన్ మండల దీక్షలు

**మంగపేట, ఏప్రిల్ 2 మన సాక్షి**



మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని భక్త హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు 41 రోజుల పాటు అత్యంత కఠినమైన నియమాలతో కొనసాగించే మండల దీక్షలను (హనుమాన్ మాలధారణ) గురు వారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ?శాస్త్రోక్తంగా మాలధారణ. ఆలయ అర్చకులు ఈశ్వర్ ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో ఈ దీక్షా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తులకు మాలధారణ చేయించారు. ఈ సందర్భంగా భక్తుల 'జై హనుమాన్' నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

**అర్చకుల సందేశం:**

ఈ సందర్భంగా అర్చకులు ఈశ్వర్ ఆనంద్ శర్మ మాట్లాడుతూ. హనుమాన్ దీక్ష అనేది కేవలం శారీరక నియమం మాత్రమే కాదని, ఇది ఇంద్రియ నిగ్రహానికి, మానసిక ఉల్లాసానికి మరియు ఆధ్యాత్మిక బలానికి మార్గమని పేర్కొన్నారు. మండల కాలం పాటు నిష్టతో స్వామిని కొలిచే భక్తులకు ఆంజనేయుని అనుగ్రహంతో సకల కష్టాలు తొలగిపోతాయని ఆయన వివరించారు. ?ఈ కార్యక్రమంలో మండలంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, హనుమాన్ దీక్షాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న నీలం మధు

**కొల్చారం, ఏప్రిల్ 02,మన సాక్షి**



మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మూడవరోజు పెద్దమ్మ తల్లికి బోనాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీలం మధు ముదిరాజ్ హాజరై పెద్దమ్మతల్లి దర్శించుకున్నారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరి పైన ఉండాలని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సభ్యులు నాయకులు గడ్డమీద శ్రీనివాస్, అప్పాజీ పల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, పుల్లబోయిన నరసింహులు, గాండ్ల యాదగిరి, నరసింహులు, పోచయ్య, పెంటయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జాజాపూర్‌లో ఘనంగా జట్టీ హనుమాన్ జయంతి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 02 మనసాక్షి :-**



నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం జట్టీ హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఉదయం ఆలయంపై కాషా య ధ్వజారోహణం చేశారు. అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకం,విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలునిర్వహించారు. లోకకళ్యాణం కోసం హోమం జరిపారు. కాగా స్వామి వారి అనుగ్రహంతో సంతానం కలిగిన భార్యా భర్తలు తమకు కలిగిన సంతానం చిన్నారులకు స్వామి వారి ఆలయం ముందు బంగారం(బెల్లం)తో నాణేలతో,లడ్డు తో తులాభారం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో జరిపే హోమంలో కూర్చుని సంతానం కలగాలని మొక్కుకున్న భార్య భర్తలు వచ్చే ఉత్సవాల నాటికి స్వామివారి అనుగ్రహంతో సంతానం కలుగుతుందన్న విశ్వాసం స్వామివారి భక్తులకు ఉంది. ఈ సారి అలా సంతానం కలిగిన 63 మంది చిన్నారులకు స్వామి వారి ముందు తులాభారం వేసి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలకు స్థానిక భక్తులతో పాటు కర్ణాటక,మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. నిర్వాహకులు భక్తులందరికీ అన్నప్రసాదం అందజేశారు.

# అభయాంజ నేయ స్వామి ఆలయానికి వెండి బహుకరణ.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 02 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా కేంద్రం లోని గొడుగు గేరి శ్రీ అభ యాంజనేయ స్వామి ఆలయానికి బట్టి కృష్ణ కుమా రుడు బట్టి శ్రీ కిషన్ పది తులాల వెండిని గురువారం హనుమాన్ జయంతి సంద ర్భంగా బహుకరణ చేశారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పోషల్ వెంకట్ రాములు, పూజారి శివానంద్ చేతుల మీదుగా బహుకరణ చేశారు. అంతకంటే ముందు తెల్లవా రుజాము నుండి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు నారా యణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి, నాగమ్మ మాణిక్యప్ప, గొల్ల రవి , శ్వేతా వెంకటేష్ గౌడ్, లతోపాటు కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు మిర్చి వెంకటయ్య, పళ్ళ గోపాలకృష్ణ, పళ్ళ వెంకట్ రాములు, డబ్బా నారా యణ, కావాలి రాజు, సంజు ప్రకాష్, యాదగిరి నగేష్, పోషల్ నారాయణ, కుంటి మారి నర్సింలు, గొడుగు లక్ష్మణ్, పళ్ళ రవికుమార్ ,శివశంకర్,అశోక్ ,సంతోష్ , పళ్ళ హనుమంతు, పళ్ళ రాజు , బొంబాయి బాలాజీ, బి మోహన్ లతోపాటు తదిత రులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మండలంలో గ్రామసభలు

**మందమర్రి 02ఏప్రిల్ మనసాక్షి**



మందమర్రి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం గ్రామ సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో గ్రామస్తులు తాగునీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల ను విడుదల చేసిందని పలు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి తీర్చాలని సర్పంచులను కోరారు. అలాగే గ్రామ సభలలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ఎందుకు హాజరుకావడం లేదని నిలదీశారు. విద్యుత్ శాఖ అధికారులను విద్యుత్ సమస్యలు వంగిపోయిన స్తంభాలు సరిచేయాలని క్రిందకు వేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయాలని రైతులు కోరారు. అలాగే గ్రామాలలో కోతుల బెడద తీవ్రంగా ఉందని వాటిని నివారించాలని ఫారెస్టు అధికారుల ను కోరారు. అందుకువాటికి సంబంధించిన బాధ్యతలన్నీ గ్రామపంచాయతీ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు బచ్చలి రాములు రామటెంకి శ్రీలత నెండుగురి పున్నం. పెంచాల మధు వెంకటేష్ కార్యదర్శులు పుప్పాల సవ్య రాజేష్ సంధ్యారాణిసంబంధిత అధికారులు అసిస్టెంట్ రేంజ్ ఆఫీసర్ సంతోష్ .బీట్ ఆఫీసర్ రాజేశ్వరి. ఉపాధ్యాయుడు గోపి .విద్యుత్ శాఖ ప్రభాకర్. అంగన్వాడీ. ఆశా. వర్కర్లు పోలీస్ సిబ్బంది. వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రతినెల 10వ తేదీన జీతాలు ఇవ్వాలి

**మందమర్రి02ఏప్రిల్ మనసాక్షి**



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల 10వ తేదీన జీతాలు ఇవ్వాలని జీతాలతో పాటు జీతం చిట్టీలు ఇవ్వాలని ఐ.ఎఫ్.టి. యు కాంట్రాక్టు కార్మికుల యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి జాఫర్.టి. శ్రీనివాస్ లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే ప్రతి సంవత్సరం సీ.ఎం పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వాలని సింగరేణిలో జీవో ఉన్నప్పటికీ దాదాపు కొన్ని సంవత్సరాల నుండి జీతం చిట్టీలు కానీ సీ.ఎం పి.ఎఫ్ చిట్టీలు గానీ కాంట్రాక్టర్లు వర్కర్లకు ఇవ్వకపోవడం లేదని అలాగే దానిని సింగరేణి అధికారులు పర్యవేక్షించకపోవడంశోచనీయం అని అన్నారు. అనేకసార్లు సీఎం పిఎఫ్ చిట్టీలు చిట్టీలు ఇవ్వాలని అధికారులకు తెలియచేసా పట్టించుకున్న పాపనపోలేదన్నారు. కార్మికులు తాము దాచుకున్న డబ్బులు ఎన్ని ఉన్నాయో తెలియడంలేదని సీ.ఎం.పి.ఎఫ్ లో జమ అవుతున్నాయో లేదో అని ఆందోళనలో కార్మికులు ఉన్నారన్నారు. తక్షణమే వారికి ఇవ్వవలసిన పాత వేతన చిట్టీలు. సి.ఎం.పి.ఎఫ్.పత్రాల తోపాటు ఈ సంవత్సరం ఈనెల జీతం చిట్టి సీఎం పీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని ఐ.ఎఫ్టి.యు.నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆలూర్ గ్రామసభలో గళమెత్తిన ప్రజలు

**ఆర్మూర్,ఏప్రిల్:02,మన సాక్షి**



ఆలూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకవర్గ సభ్యులు, ఎంపీడీవో అధికారులు ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలపై అధికారుల బృందం ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించింది. పథకాలకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియను కూడా ఈ సభలోనే చేపట్టారు. ప్రజల నుండి సమస్యలను స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్సులకు విశేష స్పందన లభించింది. వీధి దీపాలు,డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలపై ప్రజలు విన్నపాలు సమర్పించగా, అధికారులు వాటి పరిష్కారం కోసం తక్షణ కార్యాచరణను నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని తీర్మానించుకోవడంతో ఈ సభ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కెర విజయ్, ఎంపీడీవో గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి



**గోదావరి ఖని ఏప్రిల్ 2 మన సాక్షి**

రామగుండం నగరాన్ని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ పిలుపు నిచ్చారు . ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 47, 48, 49 డివిజన్ల సంయుక్త వార్డు సభ మార్కండేయ కాలనీ లోని ఓ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ వార్డు సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఇక్కడ నుండి వలస పోయిన వారు గత రెండేళ్లుగా రామగుండం నగరంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఇక్కడే ఇల్లు కట్టుకొని స్థిర పడడానికి తిరిగి వస్తున్నారని అన్నారు. రామగుండం నగరాభివృద్ధికి అవసరమైన కోట్లాది రూపాయల నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ నిధులు సద్వినియోగం చేసుకుంటూ ప్రతి వాడలో రోడ్లు , యు జి డి , వీధి దీపాలు , మంచి నీరు తదితర వసతులతో పాటు ప్రదాన రహదారులు , కూడళ్ళు , వ్యాపార కేంద్రాలు అందంగా విశాలంగా తీర్చిదిద్దుకుంటున్నామని అన్నారు. ఈ వార్డు సభలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , కార్పొరేటర్లు దాసరి సాంబమూర్తి , రేణికుశీట్ల నిర్మలా దేవి , సాగి సంతోష్ రావు , కార్పొరేటర్లు ముస్తఫా , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 02 మనసాక్షి :-**

గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని నారాయణపేట మండలం చిన్న జట్రామ్ గ్రామ సర్పంచ్ నడిమింటి జ్యోతి నాగేష్ అధికారులను కోరారు. గురువారం ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సరోజమ్మ, కార్యదర్శి సుజాత,ఉప సర్పంచ్ ఎస్.రమేష్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికుల ఉద్యమం ఆగదు.

## కార్యాలయం ముందు వంటా వార్పు

**నారాయణపేట టౌన్ ఏప్రిల్ 02 మనసాక్షి :-**



తెలంగాణలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఏపీఎస్.ఈబి. రూల్స్ వర్తించేవరకు ఉద్యమం విరమించేది లేదని విద్యుత్ ఆర్టీజన్ కార్మికులు ఈ వంటా వార్పు కార్యక్రమంలో దీక్ష భూనారు. ఈ సందర్భంగా వీరికి 1104 యూనియన్ నారాయణపేట డివిజన్ ప్రెసిడెంట్ మొగులప్ప , సర్కిల్ ప్రెసిడెంట్ పోలెమోని గోవింద్ రాజు , నూనె రఘు , మహేష్ గౌడ్, రమేష్ , ఎస్.ఎస్టి యూనియన్ వెంకటన్న, గోవింద్, రాజేష్ ఖన్నా, 327 యూనియన్ మహిముద్, భీమప్ప లు ఈ వంటా వార్పా కార్యక్రమానికి తమ మద్దతును తెలిపారు. గురువారం ఎస్.ఈ. కార్యాలయం ముందు పెద్ద ఎత్తున కార్మికులు వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గత ముప్పై ఏళ్ల నుండి విద్యుత్ శాఖ ను నమ్ముకొని విధులు నిర్వహిస్తుంటే ప్రభుత్వం మాపట్ల నిర్లక్ష్య ధోరణి వీడి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని విద్యుత్ కార్మికు సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ పి డి సి ఎల్ ఆర్గనైజర్ రాఘవెందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ దిల్దార్, డివిజనన్ చైర్మన్ నర్సిములు,కొ చెర్మన్, లక్ష్మీకాంత్, రమేష్, కన్వీనర్ జైపాల్, శ్రీధర్, జె. వెంకటేష్ , మహమ్మద్ పాషా, శశికాంత్, రాములు , సంపూర్ణేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో హనుమాన్ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి 02 ఏప్రిల్ మన సాక్షి**



హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చందానగర్ గంగారాం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ,శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి లో సీనియర్ నాయకులు చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , మారబోయిన రాజు యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భక్తికి, అపారమైన శక్తికి ప్రతీక అయిన శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఇంటా సుఖశాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఆంజనేయుడి మహిమ కేవలం బలంలోనే కాకుండా, జ్ఞానం, వినయం, నిస్వార్థ సేవలోనూ ప్రతిఫలిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు,మహిళలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు,మహిళలుభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పుస్తకాలు సేకరణ

**రామసముద్రం ఏప్రిల్ 2 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని కేసీ పల్లె, చొక్కాండ్ల పల్లె గురువారం ప్రత్యేక స్వచ్ఛత డ్రైవ్ నిర్వహించారు ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్,సిబ్బంది స్వచ్ఛ రథం ఆపరేటర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాత పుస్తకాలు, నోట్ బుక్స్, పాత న్యూస్ పేపర్లు సేకరించారు. ఎంపిడివో మాట్లాడుడుతూ గ్రామాల్లో పరిశు భ్రత పెంపోందించాలనే లక్షంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ప్రభుత్వ ఆదేశాలతో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని, విద్యార్థులకు మన గ్రామ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**రామసముద్రం ఏప్రిల్ 2 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి ఇంగ్లిష్ పరీక్ష తో గురువారం ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద సిబ్బంది విద్యా ర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోఏ ఎస్సై హిమాచలపతి హెడ్ కానిస్టేబుల్ జి. మోహన్ మహిళా పోలీస్ లు, వైద్య సిబ్బంది 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్షలు ముగిసాయి .జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టి బాబు పరీక్ష కేంద్రాలు వద్ద ఇన్విజిలెటర్లకు, సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా హెచ్ ఎం చిట్టిబాబు, మునిస్వామి నాయక్ మస్తాన్ భీ ఏర్పాట్లు చేశారు.విద్యార్థులు పరీక్షలు ముగియగానే విద్యార్థుల కళ్లల్లో ఆనందం మరి కొందరిలో భాధ ఈ ఐదు సంవత్సరాలు ఒకే చోటులో చదివి ఇప్పుడు పరీక్షలు అయిపోగానే వారి వారి గ్రామాలకు వెళుతుంటే విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు, ఎవరెవరు ఏ కాలేజీ లో చేరుతావు అని చర్చించుకున్నారు.

# ఒంటిమిట్ట పుణ్యక్షేత్రానికి ఆధ్యాత్మిక శోభ

**ఒంటిమిట్ట అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ సమీక్ష**

**రామసముద్రం ఏప్రిల్ 2 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా ఒంటి మిట్ట తిరుమల లాగా ప్రసద్ధి చెందేలా ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఒంటిమిట్టను తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. గురువారం ఒంటిమిట్ట స్టేట్ గెస్ట్ హౌస్ నందు నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ టిటిడి జేఈవో గార్లతో ఒంటిమిట్ట అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు.

ఒంటిమిట్ట మరియు రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తో ప్రత్యేకంగా చర్చించారు.ఒంటిమిట్ట పవిత్ర పుణ్యక్షేత్రం నందు అభివృద్ధితో పాటు స్థానికంగా కూడా ఉపాధి అవకాశాలను పెంచేలా ఉండాలన్నారు.యువతకు ఉపాధి కల్పించేలా,పరిశ్రమల ఏర్పాటు చేసి సంపద సృష్టించే కేంద్రంగా ఒంటిమిట్ట ఒంటిమిట్టను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.అదేవిధంగా జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేసే ఐలాండ్ తో పాటు అన్ని ముఖ్య ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు వేద పండితుల సూచనలు సలహారమేరకు ఉండాలన్నారు.ఒంటిమిట్ట గ్రామానికి ఒక అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# వైభవంగా హనుమాన్ విజయోత్సవ శోభ యాత్ర

**మేడ్చల్, ఏప్రిల్ 02 మన సాక్షి :**



మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధి లక్ష్మాపూర్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ యాత్ర అంగరంగ వైభవంగా జరిగింది.సప్పిడి నిఖిల్, గౌటే వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభాయాత్రలో హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ బండ నుంచి ప్రారంభమైన యాత్ర, తెలుగు తల్లి విగ్రహం వరకు ఘనంగా సాగింది.

ఈ సందర్భంగా భక్తులు భజన మేళాలతో, "జై హనుమాన్", "జై శ్రీరామ్" నినాదాలతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ పారుపల్లి నాగరాజు, నాయకులు కటికల వైద్యనాథ్, చిన్నలచ్చ శ్రీనివాస్ గౌడ్, బండి జగన్నాథం, క్యాసారం సాయి శ్రీనివాస్ చారి, శాడా శావుకరి, పారుపల్లి ఎల్లం, గూగులవత్ వెంకటేష్, క్యాసారం సాయి, పారుపల్లి మల్లేశ్, డప్పు సురేష్,సింగం రాజు, నడిపల్లి వర్మ, గిరుకుల సాయి, తదితర యువ జన సంఘాలు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**వెల్దండ ఎప్రిల్ 02 మన సాక్షి:**




మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం వెల్దండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. గ్రామానికి 48 ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు మంజూరు చేశామని, ఇంకా అర్హులైన లబ్ధిదారులకు రెండవ విడుదల చేస్తామని తెలిపారు. గ్రామంలో గృహజ్యోతి ద్వారా 989 మంది లబ్ధిదారులకు ఉచిత కరెంటు అందించామని తెలిపారు. నూతన రేషన్ కార్డులను మంజూరు చేసి, సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. అలాగే మండలంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను మండలానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన సుధా సత్యనారాయణకు రూ. 49 వేలు, అన్నపు పద్మకు రూ. 19 వేల రూపాయల సీఎంఆర్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, ఎంపీడీవో కృష్ణయ్య, తాహసీల్దార్ కార్తీక్ కుమార్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఏడి శంకర్, మండల వైద్యాధికారి సింధు, ఏఈ వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి గిరి గౌడ్, మరియు వార్డు సభ్యులందరూ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మక్తల్ 6 వ వార్డు ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 02 మనసాక్షి :-**




నారాయణపేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధి లోని 6 వ వార్డు ఉప ఎన్నిక కు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను జారీ చేసిన ట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గత ఫిబ్రవరి 11 న రాష్ట్రవ్యాప్తంగా కార్పొరే షన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించింది. అయితే మక్తల్ మున్సిపాలిటీలోని 16 వార్డుల ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి అన్ని ఏర్పాట్లు చేయగా పోలింగ్ కంటే ముందు మక్తల్ పట్టణంలోని 6 వ వార్డుకు నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి ఆత్మ హత్య చేసుకోవడంతో ఫిబ్ర వరి 11 న. మక్తల్ మున్సిపా లిటీలోని 15 వార్డులకు మాత్ర మే పోలింగ్ జరిగింది. 6వ వార్డు పోలింగ్ బిజెపి అభ్యర్థి మృతితో రద్దు అయింది. తాజాగా మక్తల్ పట్టణంలో ని 6వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక కు ఎన్నికల సంఘం నోటిఫికే షన్ జారీ చేయడంతో గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ ఉప ఎన్నిక షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 2 నుంచి 6 వరకు బీజేపీ అభ్య ర్థి నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని, 7న నామి నేషన్ పరిశీలన, 8 న అప్పీలు కు అవకాశం ఉంటుం దని, 9న నిర్ణయం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 10 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహర ణకు గడువు ఉందని మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ ఫణింద్రా రెడ్డి వెల్లడించారు. ఈ నెల 18 పోలింగ్, 20 న ఓట్ల లెక్కిం పు అదే రోజు ఫలితం వెల్ల డించడం జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఏమైనా అనుకోని కారణాల తో 18న పోలింగ్ జరగక పోతే 19 న పోలింగ్, 20 న కౌంటింగ్ ఉంటుందని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. కాగా గురువారం నుంచి పోలింగ్ జరిగే వరకు ఈ నెల 20 వరకు మక్తల్ పట్టణంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికారి ప్రకటించారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**వెల్దండ ఎప్రిల్ 02 మన సాక్షి:**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం వెల్దండ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ప్రసాద్ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామంలో 18 ఇందిరమ్మ మంజూరయ్యాయని, గృహ జ్యోతి పథకం ద్వారా 300 మంది లబ్ధిదారులకు ఉచిత గృహ విద్యుత్ అందిస్తున్నామని, రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు అందుతుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోని అసంపూర్తిగా ఉన్న రైతు వేదిక భవనాన్ని పూర్తి చేయాలని, ఎమ్మెల్యే సహకారంతో 24 గంటలు నాణ్యమైన కరెంటు అందించేందుకు రూ. 8 లక్షలు మంజూరయ్యాయని, ఐదు లక్షలతో సిసి రోడ్డు ముంజూరయిందని తెలిపారు. ఇంకా గ్రామంలో అండర్ డ్రైనేజీ ఏర్పాటును ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై యువకులు స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, జిపిఓ శోభారాణి, అగ్రికల్చర్ ఏఈ డాక్యానా యక్,వార్డు సభ్యులు కట్ట పద్మమ్మ, ధన్సింగ్ నాయక్, పోలే అంజయ్య, కొమ్ము వెంకటయ్య, నరేష్, అందోజు శిరీష, యువకులు కొమ్ము రవి, పడాల వెంకటేష్, కుర్ర శివ నాయక్, బ్రహ్మచారి, యాదయ్య, చొప్పరి పాల్గొన్నారు.

# అన్యాయాన్ని ఎదిరించిన పోరాట యోధుడు పాపన్న గౌడ్



**వెల్దండ ఎప్రిల్ 02 మన సాక్షి:**

వెల్దండ మండల కేంద్రంలో బహుజన పోరాటయోధుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌడ సంఘం నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై.. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. అన్నా అని ఎదిరించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట విష్ణు గౌడ్, నాగేష్ గౌడ్,శేఖర్ గౌడ్, సాయిబాబా గౌడ్, మట్టమొదన్ గౌడ్, శ్రీను గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# వెల్దండ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా హరి కిషన్ నాయక్

**వెల్దండ ఏప్రిల్ 02 మన సాక్షి:**



వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తీమ్మినోని పల్లి,రాచూర్ తాండ కు చెందిన మూడవత్ హరి కిషన్ నాయక్ నియమితుల య్యారు.గతంలో రాచూర్ ఎంపీటీసీగా హరికి షన్ నాయక్ తల్లి పనిచేశారు.ప్రస్తుతం హరికి షన్ భార్య తిమ్మినోని పల్లి సర్పంచ్ గా కొనసాగు తున్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నమ్మినబంటుగా హరికిషన్ నాయక్ రాజకీయా లలో కొనసాగుతున్నారు.మండలంలో ఎస్టీ జనా భా ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్యే ఎస్టీ లకు ఇవ్వాలనే ఆలోచనతో హరికిషన్ నాయక్ ను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా హరికిషన్ నా యక్ మాట్లాడుతూ..ఎమ్మె ల్యే కసిరెడ్డి నారా యణ రె డ్డి సహకారంతో కాం గ్రెస్ పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని అన్నా రు.ప్రభుత్వ పథ కాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడా నికి అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతాన ని తెలిపారు.

# చిన్నారులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

**మన సాక్షి, ఏప్రిల్ 02, ఆమనగల్లు:**




ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని లిటిల్ కాలర్స్ హై స్కూల్ 25 వార్షికో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా మొదటిగా జ్యోతి ప్రజ్వలన వెలిగించడం జరిగింది యూకేజీ నుండి ఐదో తరగతి వరకు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం విద్యా వ్యవస్థలో పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజి గౌడ్ జిల్లెల్ల సుదర్శన్ రెడ్డిల దేశ భవిష్యత్తును విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే విద్య వ్యవస్థలో 40 ఏళ్లు పూర్తి చేసిన సందర్భంగా సమాజంలో విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయ వృత్తిలో ధార్మిక సంస్థలలో రాజకీయ అంగన్ లో సమాజ సేవ లైన్స్ క్లబ్లో వీరు చేసిన సేవలను పలువురు వ్యక్తులు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలతో వీరిద్దరినీ ఘనంగా సత్కరించడం జరిగింది. విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు తల్లిదండ్రులను అతిథులను ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో చుక్క అల్లాజిగౌడ్, సావిత్రి, సుదర్శన్ రెడ్డి, సుజాత, శ్రీశైలం, యాదయ్య,శ్వేత, అహ్మద్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కు వినతి

**వెల్దండ ఎప్రిల్ 02 మన సాక్షి :**



మండల పరిధిలోని కర్రే వాని పల్లి శివారులోనీ 19 సర్వే నంబర్ లో ఉన్న ఇళ్ళ స్థలాన్ని గుర్తించి తిమ్మి నోనీ పల్లి, రాచుర్ తండా గ్రామ పంచాయతీలకి ఇవ్వాలని గ్రామస్థులు ఎమ్మార్వో కార్తీక్ కుమార్ కు వినతి పత్రం అందజే శారు.గురువారం గ్రామ సభలో ఇళ్ల స్థలానికి సంబంధించిన భూమిని గ్రామ పంచాయతీల కి అప్పజెప్పలని తీర్మానం చేశా రు.వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి కిషన్ నాయక్ రమేష్,కిషన్,రమేష్ లు ఉన్నారు.

## గ్రామాలలో మిన్నంటిన హనుమాన్ జయంతి వేడుకలు

ఆర్మూర్,ఏప్రిల్:02,మన సాక్షి



ఆలూర్ పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సహంతో జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక వాగు గడ్డ జంబి హనుమాన్ ఆలయంలో వేకువజాము నుండే భక్తుల రద్దీ నెలకొనగా, అర్చకులు స్వామివారికి అభిషేకాలు, సింధూర అలంకరణలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్షలో ఉన్న అంజన్న స్వాములు సామూహికంగా హనుమాన్ చాలీసా, దండక పారాయణం చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అనంతరం పట్టణ వీధుల్లో నిర్వహించిన భారీ శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. డీజేల హోరు, భక్తి గీతాల నడుమ యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేయగా, "జై శ్రీరామ్" నినాదాలతో పురవీధులన్నీ మారుమోగాయి. ఈ వేడుకల్లో భాగంగా భక్తులందరికీ భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు మగ్గిడి సూర్య మాట్లాడుతూ.. ప్రతి ఏటా హనుమాన్ జయంతిని గ్రామస్తుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా భక్తులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# పది రోజులు కూడా అసెంబ్లీ నడిపించలేదు

గరిడేపల్లి ఏప్రిల్ 2 మనసాక్షి



అసెంబ్లీ అంటే ప్రజా సమస్యలపై చర్చించే వేదిక, అటువంటి వేదికపై కూడా కుల రాజకీయం చేస్తున్న ఘనత రేవంత్ కె దక్కుతుంది.

ప్రశ్నిస్తే కేసులు,, నిలదీస్తే అరెస్టులు ఇది కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి సిద్ధాంతం.ఒంటెద్దు నరసింహా రెడ్డి, అన్నారు,

గరిడేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరు చూస్తే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు.

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో టిడిపి కాంగ్రెస్ పార్టీ,, పాత కాంగ్రెస్ పార్టీ మధ్య వైరం తారాస్థాయికి చేరిందని అన్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా ఆహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని అటువంటి జీవన్ రెడ్డిని కూడా పార్టీలో నుండి బయటకు వెళ్లగొట్టడం జరిగిందని అన్నారు.

ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ పై అడ్డగోలు కేసులు పెడుతూ రాక్షస ఆనందం పొందుతున్నాడు.

ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కే ఎల్ ఎన్ రెడ్డి, కీత రామారావు, సర్పంచులు మాశెట్టి నాగలక్ష్మి శ్రీహరి, బోద సైదిరెడ్డి, సుధా నాగరాజు, రామ్ సైదులు, మాజీ ఎంపీటీసీ కడియం వెంకట్ రెడ్డి, బానోతు వెంకటేశ్వర్లు, గుగులోతు హేమ్లా నాయక్,

మామిడి వెంకటేశ్వర్లు కీతా నాగరాజు, భిక్షం, వీరయ్య గౌడ్, ఉమ్మడి నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, సోషల్ మీడియా సభ్యులు పంగ వీరస్వామి, నారాయణ అమరగాని వెంకటేశ్వర్లు బోధ శ్రీనివాసరెడ్డి, బండ్ల గోపాల్, నగేష్ పిల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ ఏప్రిల్ 02, మనసాక్షి :



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సమస్యల పరిష్కారానికే గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం, రైతు భరోసా సన్న బియ్యం, పింఛన్లతో పాటు ఇతరత్రా పథకాలు లబ్ధి పొందుతున్న వారి వివరాలను గ్రామసభల్లో అధికారులు వెల్లడిస్తారని తెలిపారు. పథకాల అమలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావచ్చని జిల్లా సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను ప్రజలంతా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. గ్రామసభ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే మహేశ్వర్ కరీంనగర్ రూరల్ తహసిల్దార్ నర్సింగరావు, స్థానిక సర్పంచ్ సాయిళ్ళ శ్రావణి, పలువురు అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాపన్న అడుగుజాడల్లో నడవాలి

నడిగూడెం ఏప్రిల్ 02,మన సాక్షి :



సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాపన్నని యాది చేసుకోవడమే కాదు వారి అడుగుజాడల్లో నడవడమే వారికిచ్చే నిజమైన నివాళి. పాపన్న జీవిత విశేషాలు, వారి గొప్పతనం చెప్పుకుంటూ పోతే సరిపోదు. కష్టజీవుల రాజ్యం కోసం పోరాడాలి. మన రాజ్యాంగంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించాలని చెప్పుకున్నప్పటికీ 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. పేదరికం మరింత పెరుగుతుంది. ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. కుల పీడన, అసమానతలు పట్టిపీడిస్తున్నాయి. అగ్రకుల దూరహంకారాలు రోజు రోజుకు పెచ్చు మీరుతున్నాయి. తక్కువ కులం అని చిన్న చూపు చూడడం, గుడిలోకి రానీయకపోవడం నేటికీ కొనసాగు తున్నాయి. ఇక రాజకీయ రంగంలో కోటీశ్వరులదే పైచేయి. మామూలు వాళ్లు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి లేదు. ఇలాంటి స్థితిలో అంబేద్కర్ రాజ్యాంగం లో మనకు కల్పించిన హక్కుల కోసం పోరాడాలి. కూలీలు, రైతులు, శ్రామికుల తరపున నిలబడాలి కలబడాలి. శ్రామిక రాజ్యం స్థాపన కోసం, సామ్యవాద సాధన లక్ష్యంగా అడుగులు వేయాలి. అదే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని అన్నారు.ముందుగా సంఘం జెండాను ఎరగాని లింగయ్య ఆవిష్కరించారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ రామిని విజయ వర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు మిర్యాల గురవయ్య,కాసాని శ్రీనివాసరావు, గ్రామ వార్డు మెంబర్ మిర్యాల శ్రీను,స్థానిక డాక్టర్ ఆర్.ఎం.పి వీఎల్ఎన్ గౌడ్, సోమ వీరయ్య, మండవ నాగమణి, పోలంపల్లి రాజు, పోలంపల్లి చిన్న వీరయ్య, బెల్లంకొండ లింగయ్య, బెల్లంకొండ వెంకయ్య, మిర్యాల శీను ,మిర్యాల గురుస్వామి ,కన్నెబోయిన ఉప్పలయ్య ,రాజుల కృష్ణమూర్తి, పగడాల బుచ్చిరెడ్డి ,కాంపాటి ఉపేందర్, గుజ్జ కోటయ్య, రెడ్డి మల్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మెకానికల్ విద్యార్థుల వీడ్కోలు సంబరాలు



కరీంనగర్ ఏప్రిల్ 02, మనసాక్షి :

తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ అలోహా- 2కే 26 మరియు సి.ఎస్.సి ఇంజనీరింగ్ సాండిజ్యా-2కే 26 ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు పార్టీ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఛైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాడమిక్స్ లో చురుకుదనంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిగత విశేషాలను పెంపొందించుకుంటూ ఉద్యోగాలకు ఎంపికయ్యేలా విద్యార్థులు అందరూ సాధన చేయాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోర్స్ చేసిన విద్యార్థులు తృతీయ సంవత్సర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని మరియు చాట్ జి.పి.టి. మీద ఆధారపకడకుండా స్వంత మేధస్సు ఉపయోగించి తమ విజ్ఞానాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ అధిక మార్కులు సాధించిన ఫైనల్ ఇయర్ విద్యార్థులలో టాపర్లకు మెమొంటోళ్లు బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇన్‌చార్జి గొంటి రమేష్, వివిధ డిపార్ట్‌మెంట్ల విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



శివంపేట ఏప్రిల్ 2 మన సాక్షి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మెదక్ జిల్లా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మర్యాద అపూర్వకంగా కలిసి పుట్టినరోజు సందర్భంగా విజయవాడలోని కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం సీఎం చంద్రబాబు నాయుడును అమరావతిలో కలుసుకొని బోకెను అందజేశారు ఆరోగ్య యోగక్షేమ పాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రం రెడ్డిలు అభిమానులు తదితరులు ఉన్నారు


## గ్రామాల్లో కార్యక్రమాలు



శివంపేట ఏప్రిల్ 2 మన సాక్షి

శివంపేట మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలో ఉన్న గ్రామపంచాయతీ రూప తండా. సర్పంచ్ మాలోత్ కిషన్ మాలోది లక్ష్మణ్. ఆధ్వర్యంలో దర్గా భవాని దసరా వేడుకల్లో జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుహాసిన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు గంగాధర్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి రాజిరెడ్డి కందికొండ అశోక్. ఉప సర్పంచ్ రాజు. ఈ దసరా దర్గా భవాని వేడుకల్లో జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుహాసిన్ రెడ్డి పాల్గొని గిరిజన మహిళలు చిన్నారులతో నృత్యం చేస్తూ ఆనందపరిచారు. గిరిజన మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు



శివంపేట ఏప్రిల్ 2 మన సాక్షి

శివంపేట మండలంలోని చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ సహకారాంజనేయ స్వామి దేవస్థానం సందర్శించి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందిన తెలంగాణ రాష్ట్ర ఆర్య కటిక సంఘం అధ్యక్షులు గోగి గారు సుధాకర్ దర్శించుకొని పూజలు చేసే సామి వారి ఆశీస్సులు పొందారు ముందుగా ఆలయ నిర్వహకులు వారికి ఘనంగా స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు శ్రీ సహకారాంజనేయ స్వామి దేవస్థానం స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన వేడుకున్నారు ఆయన వెంట ఆర్య కటిక సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## సొంత నిధులతో మాజీ జెడ్పిటిసి బోరు

శివంపేట ఏప్రిల్ 2 మన సాక్షి



శివంపేట మండలంలోని బిఖ్య తాండ పంచాయతీలో సిత్య తండాలో మంచినీటి సౌకర్యం కోసం మాజీ జడ్పిటిసి మహేష్ గుప్తా ఆధ్వర్యంలో తో సొంత నిధులతో గిరిజన తండాలో మంచినీటి సౌకర్యం కోసం నూతనంగా బోర్ బావిని తవ్వించడం జరిగిందని ఆ తాండ పంచాయతీ సర్పంచ్ నినావత్ విజయ్ తెలిపారు మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా దృష్టికి మంచినీటి సమస్య తీసుకెళ్లగా నూతన గతన సొంత నిధుల నుండి బోర్ బావిని తవ్వించడం జరిగిందని ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా తాండ పంచాయతీ నుంచి గిరిజనులు చిన్న పెద్దలు అందరు ప్రత్యేకంగా వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారని సర్పంచ్ నేనా విజయ్ తెలిపారు మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్త ఆశీస్సులు మాపై ఉండాలని కూడా వారు వేడుకున్నారు పంచాయతీ సభ్యులు శారద గోపాల్ సుశీల సురేష్ మోహన్ నాయక్ కిషన్ నాయక్ రవి నాయక్ గిరిజన నాయకులు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి



నడిగూడెం ఏప్రిల్ 02,మన సాక్షి :

గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అబ్బిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ కమలమ్మ ఎడవల్లి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండ లో అబ్బిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన గ్రామసభ లో మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని దృఢ సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహకారంతో గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సీసీ సుజాత , పంచాయతీ కార్యదర్శి పెండెం నాగమణి , ఉప సర్పంచ్ బెజ్జం స్వప్న, వార్డు సభ్యులు ఎస్.కె నాగుల్ మీరా రేవూరి నాగబాబు, వీరయ్య , సంఘ బంధం లీడర్లు ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిదులు, గ్రామ పెద్దలు,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వ్యవసాయ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్,వివోలు వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.?

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**నాచారం,ఏప్రిల్ 02,మన సాక్షి:**



బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ బహుజనులందరూ ఏకతాటి మీదికి వస్తేనే తెలంగాణలో రాజ్యాధికారం సాధించగలుగుతామని, ఈ దేశంలో జంతువులకు లెక్కలు ఉన్నాయి కానీ, బీసీలకు లెక్కలు లేవన్నారు. జనగణనలో బీసీలకు స్పష్టంగా లెక్కచేయాలని బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు అందరం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు హరీష్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, రాజ్యాధికారం సాధించాలంటే కుట్రలకు బలి కావద్దన్నారు. అందరూ ఏకతాటి మీద ఉంటేనే తెలంగాణ రాష్ట్రంలో, దేశంలో అయినా రాజ్యాధికారం సాధించ గలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బు అయోధ్య గౌడ్, ఓయూ జేఏసీ నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతాం

### డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ డాక్టర్ రామచంద్రునాయక్

**నర్సింహులపేట,ఏప్రిల్02,మన సాక్షి:**



డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతామని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు.గురువారం రోజున పడమటి గూడెం గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను అందించడంలో ప్రభుత్వం సఫలీకృతం అయిందని తెలిపారు.పడమటి గూడెం గ్రామాన్ని అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,వీధిలైట్లు గ్రామ పరిశుభ్రతకు అన్ని రకాలుగా నిధులు కేటాయించి గ్రామాన్ని మండలంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు వారన్నారు. ఇప్పటికే అనేకమందికి రైతు రుణమాఫీ,ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,రైతు సబ్సిడీ,కరెంట్ ఇతర సౌకర్యాలు కల్పించామన్నారు.గ్రామంలో మొదటి విడతలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయినయని,రెండో విడత మరికొద్ది రోజుల్లోనే ఇస్తామని, నూతన పెన్షన్లను ప్రారంభిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మండల ఎంపీడీవో రాధిక, తహసిల్దార్ రమేష్ బాబు, ఏఈ పాండునాయక్, వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జినుకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్,వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**నాచారం,ఏప్రిల్02,మన సాక్షి:**



నాచారం లో భవాని నగర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయం లో పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హనుమంతుడు బలానికి, సాటిలేని శక్తికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని తెలిపారు. హనుమంతుడి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, చంద్రయ్య, హరినాథ్ రెడ్డి, అనిల్, రాంజీ, శ్రీధర్ రెడ్డి, జవాజి శ్రీధర్ రెడ్డి, అనిత రెడ్డి, నవీన్ కుమార్, ప్రకాష్, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వీర ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరకత శివాలయంలో ఉచిత వైద్య శిబిరం

**శంకర్‌పల్లి: ఏప్రిల్ 02: (మన సాక్షి):**



గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సిద్ధార్థ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సుజిత సిద్ధార్థరెడ్డి అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ప్రాంగణంలో సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వైద్య శిబిరం సజావుగా కొనసాగింది. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెటిక్, పీడియాట్రీషన్ విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లు అజయ్ కుమార్, శ్రీకాంత్, రబ్బాని పాల్గొని 60 మంది రోగులకు సమగ్ర వైద్య సేవలు అందించారు.

గ్రామీణ ప్రాంతాల్లో అరుదుగా లభించే ప్రత్యేక వైద్య సేవలు ఒకే చోట అందడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ క్యాంపులో జీఆర్ బిఎస్, బీపీ, బరువు, రక్తపరీక్షలతో పాటు ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పారామెడికల్ సిబ్బంది సమన్వయంతో పరీక్షలు వేగంగా, క్రమబద్ధంగా నిర్వహించడంతో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందాయి. అనంతరం మరకత శివాలయంలో హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆలయ వైస్ చైర్మన్ శేఖర్ హాస్పిటల్ యాజమాన్యానికి స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మెడికల్ సిబ్బంది ఉన్నారు.

## భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ

**కూకట్ పల్లి; ఏప్రిల్ 2. మన సాక్షి.**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ చౌరస్తాలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య ప్రత్యేక పూజలు నిర్వహిం చి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వంటి పర్వదినాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమల ప్రసన్న నగర్ మాజీ అధ్యక్షులు శేఖర్, ప్రదీప్ రెడ్డి, జగదీష్, రవీందర్రావు, రమేష్, నరహరి గౌడ్, మారుతి ప్రసాద్, అఖిల్, కళ్యాణ్, రాకేష్, జైహింద్, సోనాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు చల్లని మజ్జిగ, పానకం పంపిణీ చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజాపాలన వార్డు సభలపై అధికారుల నిర్లక్ష్యం.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 02 మనసాక్షి :-**

నారాయణపేట మున్సిపా లిటీ పరిధిలోని 7, 8 వవార్డ్‌లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం భాగంగా పట్టణం లో వార్డ్ సభలను సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు నారాయణపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం నిర్వహించాల్సిన వార్డ్ సభల గురించి ప్రజలకు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహించడం వల్ల ప్రజలు సభలకు దూర మయ్యారనీ అన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రభుత్వం ఏర్పా టు చేసిన కార్యక్రమాన్ని అధికారులే ఉద్దేశపూర్వ కంగా భ్రష్టుపట్టించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికా రులపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని,అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## సమస్యలపై మంత్రి పొంగులేటికి జర్నలిస్టుల వినతి

**మన సాక్షి ఆమనగల్లు:**

ఆమనగల్లు బ్లాక్ స్థాయిలో జర్నలిస్టులుగా పని చేస్తున్న వారందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీలోని విఠాయిపల్లి సమీపంలో ఉన్న బి ఎస్ ఆర్ గార్డెన్ లో మిఠాయిపల్లి గ్రామంలో సమీకృత భూభారతి పోర్టల్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా భూభారతి పోర్టల్ ప్రారంభించిన అనంతరం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం అందించారు.ఆమనగల్లు బ్లాక్ స్థాయిలో సుమారు గత10 నుంచి 25 సంవత్సరాలుగా వివిధ పత్రికలలో విలేకరులుగా 70 మంది వరకు జర్నలిస్టులు పనిచేస్తున్నారని ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని గత ప్రభుత్వం ఆమనగల్లు బ్లాక్ స్థాయిలోని జర్నలిస్టులందరికీ కోసం కర్తాల్ గ్రామ పరిధిలో గల టోల్గేట్ సమీపంలో ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే సైతం చేయించిందని ప్లాట్లుగా గుర్తించి విలేకరులకు ఇవ్వలేదని ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలు గుర్తించి కర్తల రెవెన్యూ పరిధిలో అందు బాటులో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఆమనగల్లు బ్లాక్ స్థాయిలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం సీనియర్ నాయకులు రమణారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆనంద్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దర్వుల శంకర్,జిల్లా కమిటీ సభ్యులు యూ నుస్,జర్నలిస్ట్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, యాదగిరి,మహేష్,రాఘవేందర్, యాదగిరి, రాములు,ఉన్నారు.

## పూర్వ విద్యార్థి ఐదువేల వితరణ



**రామసముద్రం ఏప్రిల్ 2 మనసాక్షి**

మండలంలోని మట్లవారి పల్లె జెడ్పీ హైస్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థి,విశ్రాంత మిలటరీ ఉద్యోగి గుట్టమీది చిన రాజప్ప పాఠశాల అభివృద్ధికి ఐదు వేలు వితరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను పుట్టి పెరిగి చదువుకున్న స్వంత గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి మున్ముందు కూడా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. మిలటరీ ఉద్యోగిగా దేశానికి సేవలు అందించి విశ్రాంత ఉద్యోవిగా ఉంటూ పాఠ శాల అభివృద్ధికి కృషి చేయడం పలురికి ఆదర్శమని రాజప్ప సేవలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ నాయుడు , ఉపాధ్యాయులు ,పాఠశాల చైర్మన్ కృష్ణప్ప అభినందించారు.

## కుక్కల దాడిలో పాడి ఆవుమృతి

**రామసముద్రం ఏప్రిల్ 2 మనసాక్షి :**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామానికి చెందిన గౌనివారి సుబ్రహ్మణ్యం కు చెందిన పాడి ఆవు పై కుక్కలు దాడి చేశాయి. గురువారం పొలం వద్ద మేత మేస్తున్న ఆవుపై కుక్కల గుంపు దాడి చేసింది. తీవ్ర గాయాలతో ఆవు మృతి చెందినట్లు రైతు తెలిపారు.

## హనుమాన్ జయంతి వేడుకలు

**కూకట్ పల్లి, మన సాక్షి,ఏప్రిల్ 2,**



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్‌లోని శ్రీ సంజీవిని హనుమాన్ దేవాలయంలో 30వ వార్షికోత్సవం మరియు హనుమాన్ జయంతి సందర్భంగా వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. ఆలయ చైర్మన్ గూడేపు కొండల్ రావు మరియు గూడేపు నాగరాజు ఆహ్వానం మేరకు ప్రముఖులు యక్కంటి వెంకటరెడ్డి ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా యక్కంటి వెంకటరెడ్డి మాట్లాడుతూ, హనుమాన్ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వేడుకలలో స్థానిక భక్తులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావాన్ని చాటారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాలు అందించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 2 మనసాక్షి**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా, మల్కాజిగిరి నియోజకవర్గం యాదవ్ నగర్‌లోని ఆయన విగ్రహానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి గౌడ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి విగ్రహానికి పూలమాల వేసి, పాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన త్యాగాలు తరతరాలకు ఆదర్శమని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జేసి వెంకన్న, రాము యాదవ్, వెంకటేష్, చిన్న యాదవ్, చంద్రశేఖర్, నాగరాజు, ఏడుకొండలు, గౌడ సంక్షేమ సంఘ సభ్యులు మల్లేష్ గౌడ్, వెంకట్ నరసయ్య గౌడ్, బత్తిని నరసింహ గౌడ్, జీడి నవీన్ గౌడ్, మిట్టపల్లి విజయ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జగదీష్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, యాదయ్య గౌడ్, వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తడ్కల్ గ్రామ అభివృద్ధికి కృషి



**కంగ్టి, ఏప్రిల్ 02, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ ఎలిచల సుగుణ మల్లారెడ్డి కోరారు. గురువారం 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' గ్రామసభ నిర్వహించారు.

సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి జ్ఞాన్ దేవ్ సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. గ్రామ ప్రత్యేకాధికారి ఎంపిఓ లక్ష్మణ్, ఉప సర్పంచ్ సమీర్, డాక్టర్ భగవాన్ , హెల్త్ అసిస్టెంట్ సమీర్ ,ఏఈవో హన్మండ్లు , విద్యుత్ శాఖ లైన్మెన్ విష్ణు పటేల్, హాస్టల్ వార్డెన్ సంతోష్ , ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు, గ్రామ పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ పండరి నాథ్ రావు,గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి ,బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ హామీద్ , చాకలి అంబయ్య,మనోహర్, ఆంజనేయులు, నరేందర్ , రమేష్ గౌడ్ , వీరేశం, బాబు సాబ్ , జైపాల్, గంగారం,యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# గ్రామ పంచాయతీ తీర్మానం తోనే నిధులు ఖర్చు

**కొల్చారం, ఏప్రిల్ 02, మన సాక్షి**



మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేటలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల తీర్మానం మేరకే గ్రామపంచాయతీ నిధులతో గ్రామంలో అభివృద్ధి శానిటేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు రంగంపేట సర్పంచ్ ఆరిగే స్వర్ణలత విజయ్ అన్నారు. గురువారం రంగంపేటలో జరిగిన ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో నిర్వహించిన గ్రామసభ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో చేస్తున్న ప్రతి పనికి సంబంధించి వెచ్చించిన ప్రతి రూపాయికి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల తీర్మానం మేరకు నిధులు వెచ్చించినట్లు కావాలని కొంతమంది పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పంచాయతీ పాలకవర్గం సమావేశంలో ఒప్పుకుని తీర్మానించిన తర్వాత తీర్మానించలేదని తెలపడం సరికాదన్నారు. ఈ సందర్భంగా గత ఆరు నెలల కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి శానిటేషన్ కార్యక్రమాలు వివరాలను సర్పంచ్ వివరించారు. గ్రామసభలో కాంగ్రెస్ నాయకులు నిధుల అవకతవకలపై ప్రశ్నించారు. వార్డు సభ్యులకు సమాచారం లేకుండానే సర్పంచ్ వార్డులలో తన వ్యక్తులతో పనులు చేయిస్తున్నాడని ఆరోపించారు. గతంలో అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు రావడంతో తొలగించిన వ్యక్తిని తిరిగి కారోబార్గా నియమించే పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో కొద్దిసేపు గందరగోల పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిట్కూల సురేష్, వార్డు సభ్యులు ఉసికె సుగుణమ్మ నర్సింలు, ఏంబరి శంకర్, మేఘమాల, తదితరులు పాల్గొన్నారు.

# కాలువలపై అక్రమ కట్టడాలను తొలగించాలి


**గోదావరిఖని ఏప్రిల్ 2 మన సాక్షి**



కాలువలపై వెలసిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగశీగా గురువారం రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి 39 వ డివిజన్ శివాజీ నగర్ , కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొందల గడ్డ గా మారిన రామగుండంను నవ నిర్మాణశీ చేస్తున్న క్రమంలో కాలువలు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛ మైన నగరంగా రూపొందించడానికై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని పాలక వర్గం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని అన్నారు. వర్షాకాలంలోపు నగరంలోని అన్ని డ్రెయిన్ లలో పూడిక తొలగించాలని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ గా కొనసాగాలని అన్నారు. రామగుండం నగరం అభివృద్ధి చెందుతున్న క్రమంలో ప్రజలు వలస వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. నగరం లోని మారుమూల నుండి సిటీ సెంటర్ వరకు 25 నిమిషాల్లో చేరుకునేలా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సకల వసతులతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత పదేళ్లుగా కాలువల్లో పూడిక తొలగించకుండా పేరుకుపోయిన నేపథ్యంలో వర్షాకాలంలో వరదలు, అంటువ్యాధులు ప్రబలడం, దుర్వాసనతో కాలువల చుట్టు ప్రక్కల నివసిస్తున్న వారు ఇబ్బందులు పడుతుండడంతో ప్రథమ ప్రాధాన్యతగా కాలువలలో పూడిక తొలగింపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నగరంలో అన్ని కాలువల్లో సంపూర్తిగా పూడిక తొలగించేవరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ముందే చెప్పినట్టుగా రెండు చెత్త డబ్బాలు ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తిప్పారపు మానస, నాయకులు తిప్పారపు శ్రీనివాస్ తో పాటు పలువురు కార్పొరేటర్లు నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ ఇ గురువీర ఇ ఇ రామన్ , టి పి ఎస్ నవీన్, డి ఇ లు ,ఎ ఇ లు తదితరులు పాల్గొన్నారు.

# మట్లవారిపల్లె లో కోదండరాముల వారి ఊరేగింపు

**రామసముద్రం, ఏప్రిల్ 2మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో ని పెద్దకురపల్లె గ్రామపంచాయతీ మట్లవారి పల్లె గ్రామంలో జరుగుతున్నటు వంటి శ్రీ కోదండరామ స్వామి ఉత్సవాలు గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఆలయం వద్ద పచ్చని తోరణాలు పలురకాల పుష్పాలు,విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. బెంగళూరు నుండి సీతారాములు ,లక్ష్మణ, ఆంజనేయస్వామి నూతన ఉత్సవ విగ్రహాలను గ్రామానికి తీసుకువచ్చి ఆలయంలో పెట్టి అర్చకులు వేద మంత్రాలతో ప్రాణ ప్రతిష్ట చేసి పూజలు చేశారు. గ్రామప్రజలు,కార్య నిర్వాహకులు స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి,శాస్రోక్తంగా శ్రీ కోదండ రామ స్వామివారికి అర్చకులు మల్లిఖార్జున స్వామి అర్చకుల బృందంచే వేద మంత్రాలతో,అశేష జనసమూహం మధ్య స్వామివారి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు .ప్రజాప్రతినిధులు, అధికారులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించి పునీతులయ్యారు. బంధువులు, స్నేహితులు రాకతో గ్రామం కళకలలాడుతున్నది. ఈ పండుగలో గ్రామస్తులుఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమంలో కోలాటాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందో బస్తే నిర్వహించారు.

# నందిగామలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

## పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి, కాటా సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్చెరు, ఏప్రిల్ 2 (మనసాక్షి):**



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో సర్పంచ్ ఎల్లగోని విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించడంతో పాటు, సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు తోడ్పడతాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సేవకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని" తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ కష్టాలకు స్వస్తి

**శేరిలింగంపల్లి 02 ఏప్రిల్ మన సాక్షి**

అంజయ్య నగర్ మెయిన్ రోడ్డు నుండి సిద్దిక్ నగర్ మసీదు వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న డబ్బాలను చిన్నచిన్న వ్యాపార సముదాయాలను మున్సిపల్ అధికారులు తీసివేయడం జరిగింది. చాలా కాలంగా అంజయ్య నగర్ నుండి దారిలో ట్రాఫిక్ కష్టాలకు ఈరోజు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్డుకు ఇరువైపుల ఉన్న డబ్బాలను తీసివేయడం జరిగినది. రెండు రోజుల ముందుగా వ్యాపారస్తులందరికీ ముందస్తు విషయం తెలియజేసి ఈరోజు జెసిబి తో కూల్చడం జరిగినది. ట్రాఫిక్ కష్టాలకు ముగింపు పడిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులకు గురైన అంజయ్య నగర్, సిద్దిక్ నగర్ కాలనీవాసులు, మున్సిపల్ అధికారులకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం కూల్చివేతలతో ఆగకుండా ఈ రోడ్డును వెడల్పు పెంచి అభివృద్ధి చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి.



**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 02 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో శ్రీధర్, సీపీఓ ఖఘ వాహన్, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, బాలాజీ సఫారే, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ విజయోత్సవ యాత్ర

**శేరిలింగంపల్లి 02 ఏప్రిల్ మన సాక్షి**



శేరిలింగంపల్లిహనుమాన్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ యాత్ర వైభవంగా జరిగింది. బెజగం కేశవ్, చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బాపునగర్ శ్రీ దశాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర గుల్‌మోహార్ పార్క్, తరానగర్, లింగంపల్లి, చందానగర్, గంగారాం మార్గాల మీదుగా హుడా కాలనీ హనుమాన్ దేవాలయం వరకు సాగింది. భక్తులు బ్యాండ్ మేళాలు,జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ యాదవ్, రాజు యాదవ్, గోవర్ధన్ గౌడ్, వినయ్ కుమార్ గౌడ్, రవి యాదవ్.నవత రెడ్డి, నర్సింహ , రంగనాయకులు గౌడ్, పాండు గౌడ్,రాకేష్ దూబే.గోపాల్ యాదవ్, రాజు గుప్తా.దత్తు.సాయి కిరణ్ గౌడ్.సుమన్.అరవింద్ గౌడ్.హరి కృష్ణ చారి.సాయి ముదిరాజ్.రమేష్.తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

**శేరిలింగంపల్లి 02 ఏప్రిల్ మన సాక్షి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో రూ. 1 కోటి 70 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఇండోర్ స్టేడియం పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే గాంధీ మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,నార్నె శ్రీనివాస్ రావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ, అన్ని క్రీడలను ప్రోత్సహించడం ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గచ్చిబౌలి, పీజేఆర్ వంటి స్టేడియాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్టేడియాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసి, అన్ని మౌలిక వసతులు కల్పించనున్నామని చెప్పారు. పనులు నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. క్రీడలు పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని గాంధీ సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెరుగుతాయని తెలిపారు. విద్య మరియు క్రీడలలో ముందుకు సాగి మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, క్రీడాకారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మాదారంలో ఘనంగా హనుమాన్ జయంతి

**పటాన్చెరు, ఏప్రిల్ 2 (మనసాక్షి):**



పటాన్చెరు నియోజకవర్గం లోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో హనుమాన్ జయంతి 42 అడుగుల పంచముఖ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం నుండి మొదలుకొని గ్రామ యువకులు ప్రజాప్రతినిధులు జై శ్రీరామ్, జై హనుమాన్ అనే నేను నినాదాలతో బైక్ ర్యాలీ గ్రామమంత శోభయాత్ర నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద తీర్థ కార్యక్రమాలు స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ హనుమాన్ ఆలయం లేని ఊరు లేదు స్వామివారు కృపాకటాక్షాలు మన గ్రామం పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, కౌన్సిలర్స్ మల్లేష్ , గణేష్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్,యువజన నాయకులు విజయ్ కుమార్ గ్రామ యువ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్‌లో సమస్యల పరిష్కారం

**కూకట్పల్లి, మన సాక్షి.ఏప్రిల్ 2,**



వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధి లో రోడ్లపై పేరుకుపోయిన మట్టిప్పలు చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి సిబ్బంది పాల్గొని శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీ సమస్యలు విజయవంతం చేయుటకు మున్సిపల్ అధికారులు అందుబాటులో ఉండి ఏ సమస్య అయినా క్షణాల్లో పరిష్కరించడానికి శ్రేయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నర్సింగరావు, సూర్యనారాయణ, శ్రీధర్, ప్రసాద్, కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.